

12లో

# బొగ్గుల మరణంలో వీడిన మిస్టరీ..

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 23, ఫిబ్రవరి 2026 16 పేజీలు


# సాహోపర్వం

## బీటెక్ కళాశాలలకు కొత్త కష్టాలు

2లో

విద్యార్థుల ఖాతాలోకి ఫీజు రియంబర్స్మెంట్

కాలేజీ ఫీజు చెల్లింపుల్లో అవరోధాలు.

బ్యాంకు ఖాతాకు చేరిన సొమ్మును సొంతానికి వాడుకుంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులు.

సర్టిఫికెట్ల కోసం పైరవీలతో మేనేజ్మెంట్స్ పై ఒత్తిడి.

ఏపీలో డైరెక్ట్ స్టూడెంట్స్ పద్ధతికి స్వస్తి ..

పాత పద్ధతి అమలు.

ఫీజులు విద్యార్థులు చెల్లించక పోవడంతో మేనేజ్మెంట్స్ పరేషాన్



ఖమ్మం ఫిబ్రవరి **22**, ప్రభాత వార్త: గత మూడు సంవత్సరాలుగా ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించక పోవడంతో కళాశాలల యాజమాన్యాలు పీకల్లోతూ అప్పుల ఊబిలో కూరుకొ ని పోయాయి. కళాశాలలను నిర్వహించడం పెద్ద సవాలుగా మారింది. కళాశాలల సిబ్బందికి జీతభత్యాలు చెల్లించడానికి, విద్యా వనరులు కల్పించ డానికి, కాలేజీ బస్సుల నిర్వహణకు , అద్దె భవనాల రెంట్ చెల్లించడానికి నెల నెలా ఏదో ఒక రూపంలో అప్పులు చేసి కళాశాలల నిర్వహణను యాజమాన్యాలు నెట్టుకొస్తున్నాయి. మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ను చెల్లించాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఉద్యమాలను తీవ్రతరం చేశాయి. చివరకు బీటెక్ కళాశాలలో యాజమాన్యాలు గత్యంతరం లేక బీటెక్ కళాశాలలకు తాళాలు వేసి ఉద్యమబాట పట్టాయి.

## పరీక్షలు వేళ..

# భయం వద్దు..

భయంతో మెదడు మొద్దు బారే అవకాశం

సాధన దిశగా ముందుకు సాగాలి

లక్ష్యం నూతన ఉత్సవాన్ని నింపుతుంది

పరీక్షల సమయంలో నిద్ర..సమతుల ఆహారం అవసరం

భయం వీడితే..జయం మనదే అని గుర్తుంచుకోవాలి

2లో



ఏన్కూరు, ప్రభాతవార్త : ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్మీడియట్.. మార్చి14 నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు షురూ కానున్నాయి. అనేక మంది విద్యార్థులు పరీక్షలు దగ్గర పడు తున్న కొద్ది ఒత్తిడికి గురవుతున్నారు. ఇలా ఒత్తిడిని కొనసాగితే..కష్టపడి చది వింది కూడా గుర్తుకురాదు. పరీక్షలు సరిగ్గా రాయలేక పోతామనే భావన వారి ని మరింత భయపెడుతుంది.ఇది విద్యార్థి స్వయంగా సృష్టించు కునే ఒత్తిడి.. పాఠ్యాంశాల క్లిష్టత.. జ్ఞాపకశక్తి తగ్గడం..

## వార్డుల్లో తిరగండి..

# సమస్యలు తీర్చండి!



ఖమ్మం రూరల్, ప్రభాతవార్త : ఏదులాపురం మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికకాబడిన కౌన్సిలర్లు వారంలో ఐదు రోజులు.. రోజుకు రెండు గంటలు వార్డులో తిరిగి సమస్యలు గుర్తించి వాటిని తీర్చాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచించారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "ఎన్నికల వరకే రాజకీయం.. గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.

వారంలో ఐదు రోజులు..

రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే

ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్గా తీర్చిదిద్దుతాం

కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం

మున్సిపల్ చైర్పర్సన్గా అనిత..

వైస్ చైర్మన్గా తమ్మినేని బాధ్యతలు స్వీకరణ

2లో

# బీటెక్ కళాశాలలకు కొత్త కష్టాలు

**విద్యార్థుల ఖాతాలోకి ఫీజు రియంబర్స్మెంట్**

**కాలేజీ ఫీజు చెల్లింపుల్లో అవరోధాలు.**

**బ్యాంకు ఖాతాకు చేరిన సొమ్మును సొంతానికి వాడుకుంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులు.**

**ఫీజులు విద్యార్థులు చెల్లించక పోవడంతో మేనేజ్మెంట్స్ పరేషాన్**

**సర్టిఫికెట్ల కోసం పైరవీలతో మేనేజ్మెంట్స్ పై ఒత్తిడి.**

**ఏపీలో డైరెక్ట్ స్టూడెంట్స్ పద్ధతికి స్వస్తి .. పాత పద్ధతి అమలు.**

**ఖమ్మం ఫిబ్రవరి 22, ప్రభాత వార్త:** గత మూడు సంవత్సరాలుగా ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించక పోవడంతో కళాశాలల యాజమాన్యాలు పీకల్లోతు అప్పుల ఊబిలో కూరుకొని పోయాయి. కళాశాలలను నిర్వహించడం పెద్ద సవాలుగా మారింది. కళాశాలల సిబ్బందికి జీతభత్యాలు చెల్లించడానికి, విద్యా వనరులు కల్పించడానికి, కాలేజీ బస్సుల నిర్వహణకు , అద్దె భవనాల రెంట్ చెల్లించడానికి నెల నెలా ఏదో ఒక రూపంలో అప్పులు చేసి కళాశాలల నిర్వహణను యాజమాన్యాలు నెట్టుకొస్తున్నాయి. మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ను చెల్లించాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఉద్యమాలను తీవ్రతరం చేశాయి. చివరకు బీటెక్ కళాశాలల్లో యాజమాన్యాలు గత్యంతరం లేక బీటెక్ కళాశాలలకు తాళాలు వేసి ఉద్యమబాట పట్టాయి. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రజా ప్రభుత్వం విడతల వారీగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించేందుకు అంగీకరించాయి. దీనిలో భాగంగా ఫీజు రియంబర్స్మెంట్ను విడతల వారీగా విడుదల చేస్తూ వచ్చాయి. అయితే ప్రభుత్వం ఇక్కడ ఒక మెలిక పెట్టింది. ఫీజు రియంబర్స్మెంట్ పైకాన్ని కళాశాలల మేనేజ్మెంట్ కు కాకుండా విద్యార్థుల బ్యాంకు ఖాతాలోకి నేరుగా వేస్తామని చెప్పడంతో బీటెక్ కళాశాలల మేనేజ్మెంట్స్ కు కొత్త కష్టాలు వచ్చి పడ్డాయి. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థుల బ్యాంకు ఖాతాలోకే నేరుగా ఫీజు రియంబర్స్మెంట్ ను విడతల వారీగా విడుదల చేస్తున్నది. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం మూడు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కళాశాలల యాజమాన్యాలకు కొత్త కష్టాలు పరేషాన్ కు గురి చేస్తున్నాయి.

**ఫీజు రియంబర్స్మెంట్ పైకాన్ని సొంతానికి వాడుకుంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులు.**

ఫీజు రియంబర్స్మెంట్ పైకాన్ని విద్యార్థుల బ్యాంక్ ఖాతాలోకి నేరుగా వేయడం కళాశాలల మేనేజ్మెంట్స్ కు శాపంగా మారింది. తమ అకౌంట్లోకి పడిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విద్యార్థులు కళాశాలలలో చెల్లించకుండా ఆ పైకాన్ని సొంత ఖర్చులకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపయోగిస్తున్నారు. విద్యార్థులు ఇతర అవసరాలకు వాడుకున్న పైకాన్ని బ్యాంకు లోన్ ఈఎంఐ ల ద్వారా చెల్లించస్తున్న క్రమంలో ఫీజు రియంబర్స్మెంట్ పైకం బ్యాంక్ అకౌంట్లో పడుతుండడంతో బ్యాంకు వారు



ఈఎంఐ బకాయిలు కింద వెంటనే కట్ చేస్తున్నారు. దీంతో కళాశాలల యాజమాన్యాల కష్టాలు మళ్లీ మొదటికి వచ్చాయి. మూడు సంవత్సరాలుగా ఎదురుచూసిన ఫీజు రేయింబర్స్మెంట్ బకాయిలు విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో పడడం, ఆ విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ను కళాశాలలకు చెల్లించకపోవడంతో కళాశాలల నిర్వహణ పెనుభారం గా మారింది. ఫీజు రియంబర్స్మెంట్ ను సొంతానికి వాడుకుంటూ ఫీజులు అడిగితే కళాశాలలో ఏవో కబుర్లు చెప్పడం విద్యార్థులకు పరిపాటిగా మారింది. మూడు సంవత్సరాల ఎదురుచూపులకు కళాశాల మేనేజ్మెంట్ కు తీవ్ర నిరాశ ఎదురయింది. ఫీజు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేసినప్పుడు విద్యార్థులు రాజకీయ నాయకులతో , అధికారులతో పైరవీలు చేస్తున్నారు. పైగా కోర్స్ అయిపోయిన తర్వాత సర్టిఫికెట్లు ఇవ్వాలంటూ ఫీజు చెల్లించకుండానే పైరవీలతో కాలం గడుపుతున్నారే తప్ప తమ బ్యాంకు ఖాతాలో పడిన ఫీజు రీయింబర్స్మెంట్ను కళాశాలలకు చెల్లించడానికి ముందుకు రావడం లేదు. దీంతో కళాశాలల యాజమాన్యాల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిగా మారింది. ఫీజు రియంబర్స్మెంట్ పైకం డైరెక్ట్ గా విద్యార్థుల బ్యాంకు ఖాతాలోకి రావడంతో ఆ పైకాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సొంత ఖర్చులకు వాడుకోవడంతో కళాశాలల ఫీజుల విషయం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా మారింది. ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థులు ఖచ్చితంగా కళాశాలకు చెల్లించడానికి మేనేజ్మెంట్ విద్యార్థుల జాయింట్ బ్యాంకు అకౌంట్ లో వేసినప్పుడు ఆ పైకం విద్యార్థుల చదువులకు సక్రమంగా వినియోగించినట్లు అవుతుంది. ప్రభుత్వం శాస్త్రీయంగా ఆలోచించి విద్యార్థుల చదువులు సక్రమంగా ఎటువంటి ఆటంకం లేకుండా ముందుకు సాగడానికి జాయింట్ అకౌంట్ ప్రత్యామ్నాయంగా కనిపిస్తుంది. ప్రభుత్వం సీరియస్ గా ఈ అంశంపై ఆలోచించి సరైన నిర్ణయం తీసుకున్నప్పుడు అటు కళాశాలలకు, ఇటు విద్యార్థులకు రెండు వైపులా ప్రయోజనం చేకూరుతుంది. ఆంధ్రప్రదేశ్లో గతంలో ఫీజు రీయింబర్స్మెంట్ పైకాన్ని డైరెక్ట్ గా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోకి వేసినప్పుడు ఆ పైకాన్ని విద్యార్థులు సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకోవడంతో కళాశాలలకు ఫీజులు రాకపోవడం శాపంగా మారడం, బీటెక్ కళాశాలలు మూతపడే దుస్థితికి దిగజారడం జరిగింది. దీంతో ప్రస్తుత ఏపీ ప్రభుత్వం శాస్త్రీయంగా ఆలోచించి మళ్లీ పాత పద్ధతిలోనే కళాశాల మేనేజ్మెంట్ ఖాతాలోనే ఫీజు రియంబర్స్మెంట్ పైకాన్ని పంపిస్తుండడం జరుగుతున్నది.మ న తెలంగాణలో కళాశాలల పరిస్థితులు దిగజారకుండా ఉండాలంటే ప్రభుత్వం జాయింట్ ఎకౌంటు పద్ధతిలో ఫీజు రీయింబర్స్మెంట్ పైకాన్ని వేస్తే కళాశాలల మనుగడ నిరాటంకంగా కొనసాగుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.



# వార్డుల్లో తిరగండి.. సమస్యలు తీర్చండి!

**వారంలో ఐదు రోజులు..**

**రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే**

**ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్గా తీర్చిదిద్దుతాం**

**కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం**

**మున్సిపల్ చైర్పర్సన్గా అనిత**

**వైస్ చైర్మన్గా తమ్మినేని బాధ్యతలు స్వీకరణ**

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :** ఏదులాపురం మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికకాబడిన కౌన్సిలర్లు వారంలో ఐదు రోజులు.. రోజుకు రెండు గంటలు వార్డుల్లో తిరిగి సమస్యలు గుర్తించి వాటిని తీర్చాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచించారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "ఎన్నికల వరకే రాజకీయం.. గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.

**ఫీల్డ్ లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది**

ప్రజాప్రతినిధులు, అధికారులు ఫీల్డ్లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుందని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి నూతన ప్రజాప్రతినిధులకు తనదైన శైలిలో దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా నిత్యం క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. "ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి. ప్రతి పనికి నిధులు అవసరం లేదు, మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగు పడుతుంది" అని ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్గా తీర్చిదిద్దుతానని, తాగునీటి సమస్యలు, మురికినీరు నిలవకుండా చూడటం, నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇంటి వేడుకలో ఆత్మీయత**

అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ వేడుకకు మంత్రి హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, ఆత్మీయంగా పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , కౌన్సిలర్లు బుర్ర మహేష, ప్రసాద్, పూల్చంద్, బాణోత్ దివ్య, బాస్కర్, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పరీక్షలు వేళ..భయం వద్దు..

**భయంతో మెదడు మొద్దు బారే అవకాశం**

**సాధన దిశగా ముందుకు సాగాలి**

**లక్ష్యం నూతన ఉత్సాన్ని నింపుతుంది**

**పరీక్షల సమయంలో నిద్ర..సమతుల ఆహారం అవసరం**

**భయం వీడితే..జయం మనదే అన్న విషయం గుర్తుంచుకోవాలి**

**ఏన్కూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్మీడియట్..మార్చి14 నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు షురూ కానున్నాయి.అనేక మంది విద్యార్థులు పరీక్షలు దగ్గర పడు తున్న కొద్ది ఒత్తిడికి గురవుతున్నారు.ఇలా ఒత్తిడిని కొనసాగితే..కష్టపడి చది వింది కూడా గుర్తుకురాదు.పరీక్షలు సరిగ్గా రాయలేక పోతామనే భావన వారి ని మరింత భయపెడుతుంది.ఇది విద్యార్థి స్వయంగా సృష్టించుకునే ఒత్తిడి.. పాఠ్యాంశాల క్లిష్టత..జ్ఞాపకశక్తి తగ్గడం..వంటి సమస్యలు ఒత్తిడిని పెంచుతా యి.పరీక్షలు అనగానే చాలా మంది విద్యార్థులకు భయంతో..మెదడు మొద్దు బారిపోతుంది.ఈపరిస్థితుల్లో విద్యార్థులు చదవలేరని సైకాలజిస్టులు..విద్యా రంగ నిపుణులు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో త్వరలో జరగనున్న ఇంట ర్మీడియట్..రాబోయే పదవతరగతి పరీక్షల సందర్భంగాతల్లిదండ్రులు..విద్యా ర్థులు పాటించాల్సిన వాటి గురించి వారు పలు సూచనలు ఇస్తున్నారు.



**ఇతరులతో పోల్చుకోవద్దు..**

చదువుకునేటప్పుడు ఇతరులతో ఎప్పుడు కూడా పోల్చుకోవద్దు.అలా పో ల్చుకోవడం వలన ఆత్మన్యూనతా భావం వస్తుంది.దాంతో అసూయ..ఈర్ష్య కూడా వచ్చే అవకాశం ఉంది.వ్యక్తులతో కాకుండా గతంలో మీరు చదివిన విధానాన్ని..ఇప్పుడు చదువుతున్న విధానాన్ని పోల్చుకోవాలి.మీ సామర్థ్యాన్ని ఎప్పుడు కూడా తక్కువగా అంచనా వేసుకోకూడదు.మీరు మీ కుటుంబం కోసమో..చదివే విద్యా సంస్థ కోసమో..నీ మీద ఉపాధ్యాయులు పెట్టుకున్న అంచనా కోసమో..చదవడం లేదు.మీ ఉజ్వల భవిష్యత్తు కోసం చదువుతున్నారు.దానిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడానికి ప్రయత్నించాలి.అప్పుడు తప్పక విజయం సాధించగలుగుతారు.

**స్పష్టమైన లక్ష్యం అవసరం..**

త్వరలో జరగబోయే పరీక్షల్లో ఎన్ని మార్కులు సాధించాలనుకుంటున్నారో.. ముందుగానే నిర్ణయించుకోవాలి. లక్ష్యం మీలో నూతన ఉత్సాన్ని నింపుతుంది.. స్పష్టమైన లక్ష్యం ప్రణాళికతో ముందుకు దూసుకుపోవాలి.. అప్పుడే అ నుకున్న గమ్యానికి సునాయాసంగా చేరుకుంటారు..మంచి నిద్ర..సమతుల ఆహారము..ఆకుకూరలు..పండ్ల రసాలు..తీసుకోవడం ద్వారా శక్తి వస్తుంది. అనుకున్న పని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలంటే.. దానిని కాగితంపై రా సుకొని అధ్యయనం చేయాలి.రోజు దానిని చూస్తుండాలి.అది కర్తవ్యానికి గుర్తు చేసి లక్ష్యసాధన దిశగా పేరేపిస్తుంది.

**నేర్చుకుంటే అన్ని సులువే..**

పరీక్షలు దగ్గర పడుతుంటే చదవని పాఠ్యాంశాలు భయపెడుతుంటాయి.చ దువు కూడా వాయిదా వేస్తే..సమయం దగ్గర పడుతున్న కొద్ది..భయం ఎక్కు వవుతుంది. కాబట్టి ఇప్పుడే మొదలు పెట్టండి..ఏదైనా నేర్చుకునే వరకు కష్టం గా ఉంటుంది.నేర్చుకుంటే అన్ని సులువు అన్న విషయాన్ని గమనించాలి.

**చూడకుండా రాయాలి..**

చదివిన ప్రతిదీ చూడకుండా తప్పకుండా రాయాలి..పరీక్షల్లో తప్పులు లేకుం డా రాసిన దానికి మంచి మార్కులు వస్తాయి.రాసే సమయం వృధా కాదు.సాధన వలన సామాన్యులు..అసా మాన్యులుగా మారుతారు.పరీక్షల దగ్గర పడుతున్న కొద్ది రెట్టింపు ఉత్సాహంతో చదవాలి.కష్టమైన సబ్జెక్టుకు ఎక్కువగా ప్రాముఖ్యత ఇచ్చి ముందుగా పూర్తి చేయాలి.భయం వీడితే..జయం మనదే అన్న విషయం గుర్తుంచుకోవాలి.

**ఒత్తిడిని అధికమించాలి..**

పరీక్షల ఒత్తిడిని అధికమించడానికి విశ్వాసం..పట్టుదల..సంకల్పం..ఏకాగ్రత పునాదులపై విజయ సాధనాన్ని నిర్మించుకోవాలి.గతంలో ఎప్పుడు తక్కువ మార్కులు వచ్చిన..వచ్చినంత మాత్రాన ఎప్పుడూ అలాగే రావు అన్న విష యాన్ని గ్రహించాలి.తక్కువ మార్కులు రావడానికి గల కారణాలను మాత్ర మే విశ్లేషించుకోవాలి.తప్పులు చేసినట్లు అనిపిస్తే వాటిని తిరిగి చేయకుండా జాగ్రత్త పడాలి.క్రమ పద్ధతిలో చదవాలి..పాఠ్యాంశాన్ని క్రమ పద్ధతిలో చదు వుతూ ఎప్పటికప్పుడు పునశ్చరణ చేసుకుంటుండాలి.ఒక్కో అధ్యాయం చ దివి..చూడకుండా రాసుకుంటే..మీ మీద మీకున్న ఆత్మవిశ్వాసం పెరుగుతుం ది.నేనే చేయగలను అన్న నమ్మకం..ఆత్మవిశ్వాసాన్ని పట్టుదల పెంచుతుంది.

## వెన్నం రాఘవేందర్ రెడ్డికి ముఖ్యమంత్రి ఘన నివాళి

### -కుటుంబ సభ్యులను ఓదార్చిన సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామానికి చెందిన టిపిసిసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి వెంకన్న శ్రీకాంత్‌రెడ్డి, బిగ్ టివి చైర్మన్ వెన్నం విజయల తండ్రి వెన్నం రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం వారి స్వగ్రామం రేడ్యాలకు చేరుకొని వెన్నం రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ముఖ్యమంత్రి జిల్లాకు రానున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్‌చైర్మన్‌కు సన్మానం

బయ్యారం,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:




బయ్యారం మండలకేంద్రంలోని స్థానిక వేజెల్ల సైదులు భవన్‌లో బయ్యారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా మున్సిపల్ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి రాజన్న, మండా రాజన్న, మండల కమిటీ సభ్యులు ఐదు వార్డు సభ్యులు కత్తి రమేష్‌రాజా, వంటి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సురా పానకం కోసం పక్షుల ఆరాటం

చిన్నగూడూరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

చిలుక కొరికిన పండు చాలా రుచిగా ఉంటుందని పెద్దలు చెబుతుంటారు.. పండు కాకుండా చిలుక సేవించిన సురాపానకం కూడా అదే విధంగా రుచిగా ఉంటుందంటున్నారు సురా ప్రియులు. వివరాల్లోకి వెళితే.. చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామంలో మధ్యాహ్నం సమయంలో చిలుకతో పాటు కాకులు తాటిచెట్టు గెల నుండి జారుతున్న నీరా త్రాగడానికి పోటీ పడుతుండడాన్ని గ్రామస్థులు ఆశ్చర్యంగా తిలకించారు. రామచిలుకలు, కాకులు కల్లు సేవిస్తున్న దృశ్యం వార్త కెమెరాకు చిక్కింది.



## ఇటీవల జరిగిన వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు సామాజిక సేవకులకే పట్టం కట్టారు

వైరా టౌన్ ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)



ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తున్న కుటుంబాలను ప్రజలు ఆదరించారు. రాజకీయాలకు అతీతంగా మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా 6 వార్డుల్లో లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులను ప్రజలు గెలిపించారు. వైరా మున్సిపాలిటీలోని 2, 5, 6,12,13, 20 వార్డులో లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులను ప్రజలను అక్కున చేర్చుకున్నారు . లయన్స్ క్లబ్ ఫాస్టెస్ట్ గవర్నర్ గా ఉన్న కాపా మురళీకృష్ణ సతీమణి ప్రముఖ గైనకాలజిస్ట్ కాపా చంద్రకళ 6వ వార్డులో గెలుపొంది ఏకంగా చైర్ పర్సన్ గా విజయం సాధించారు. లయన్స్ క్లబ్ లో సభ్యులుగా ఉన్న తిరుపతి శ్రీను భార్య తిరుపతి శివకుమారి 2వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థినిగా పోటీ చేసి విజయం సాధించారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ కుటుంబానికి చెందిన కట్టా కృష్ణార్జునరావు భార్య కట్టా స్వరూప రాణి 5వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థినిగా పోటీ చేసి గెలుపొందారు. లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ భార్య కాపాచంద్రకళ 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థినిగా పోటీ చేసి అపూర్వ విజయాన్ని అందుకున్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ సభ్యుడిగా..కాంగ్రెస్ పార్టీ తరఫున చైర్పర్సన్ గా కూడా ఆమె గెలుపొందారు. లయన్స్ క్లబ్ కార్యక్రమాల్లో నిరంతరం ప్రముఖ భూమిక పోషిస్తున్న మాదినేని ప్రసాద్ సతీమణి మాదినేని సునీత 12 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థినిగా పోటీచేసి విజయం సాధించారు. ఈ వార్డులో లయన్స్ క్లబ్ సభ్యులు మిట్టపల్లి నాగి భార్య కృష్ణవేణి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓడిపోయారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ సభ్యుడిగా ఉన్న ముళ్ళపాటి సీతారాములు భార్య ముళ్ళపాటి విజయలక్ష్మి 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం పొందారు. అంతేకాకుండా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐ కేర్ సెంటర్ ను నిర్వహిస్తూ నిరుపేద వృద్ధుల కళ్ళకు పునర్జీవం పోస్తున్న ఉండ్రు శ్యాంబాబు సతీమణి ఉండ్రు వరలక్ష్మి 20వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థినిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది తమ సత్తా చాటారు. ఇలా ఆరుగురు కౌన్సిలర్లు లయన్స్ క్లబ్ లో సేవా కార్యక్రమాలు నిర్వహించి మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించారు.

## నేడు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### హాజరుకానున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య తాసిల్దార్ సిహెచ్ సుధాకర్

కామేపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త:



కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోసంత్ సేవాలాల్ మహారాజ్ 287వ, జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ ఆదివారం తెలిపారు.జయంతి ఉత్సవాలు, బోగ్ బండారో కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.కాగా ఆయా కార్యక్రమాల్లో గిరిజనులు,ప్రజా ప్రతినిధు లు, ఉత్సవ కమిటీ సభ్యులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని నిర్వా హకులు కోరారు.

## సీఎం కప్ క్రీడల్లో మెరిసిన మానుకోట విద్యార్థులు

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో మహబూబాబాద్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడల్ సాధించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్ క్రీడల్లో మహబూబాబాద్ క్రీడాకారులు కరాటే సిస్టర్స్ అకాడమి తరుపున జాహిద్ మాస్టర్, సోహ మాస్టర్, ఆయేషా మాస్టర్‌ల సారథ్యంలో క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించారు. అహ్మతుల్లా గోల్డ్ మెడల్, హరీష్ శంకర్ సిల్వర్, పుచ్చకాయల లాస్యప్రియ సిల్వర్, బోడ ఇందు సిల్వర్, షేక్ షంసునీస బ్రోన్జ్ మెడల్స్ సాధించారు. సంబంధిత పాఠశాలల యాజమాన్యం, జిల్లా ప్రముఖులు విద్యార్థులను అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## బంగారం, నగదు చోరీ

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో 10 తులాల బంగారం, రూ :1,30,000/చోరీకి పాల్పడిన సంఘటనకు శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో శనివారం రాత్రి కంభంపాటి గురునాథం అనే వ్యక్తి ఇంట్లో కి ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు, ధరించి ఇంట్లోకి ప్రవేశించి భార్యాభర్తలు గురునాథం, ఉదయలక్ష్మి దంపతులను తాళ్లతో కట్టివేసి చంపుతామని బెదిరించి బీరువా తాళాలను తీసుకొని బీరువాలోని 10 తులాల బంగారం, 1,30,000/నగదును అపహరించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, అశ్వరావుపేట సిఐ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సంఘటన స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో వెళ్లి పరిశీలించారు. దోపిడి దొంగలు ఇంటి వెనకవైపు నుండి లోనికి ప్రవేశించి ఉంటారని, ఇది తెలిసిన వాళ్ళ పని ఉంటుందని మామిడి ,పామాయిల్ తోట ఫెన్సింగ్ దాటి లోనికి ఎలా ప్రవేశించారు అనే కోణంలో విచారణ చేస్తున్నట్టు తెలిపారు. గురునాథం భార్య ఉదయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

గార్ల,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

మండలంలోని చిన్నకిష్టాపురం గ్రామ పంచాయతీ దేశ్యతండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని బంజారాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ, సత్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలను బోధిస్తూ బంజారా సమాజాన్ని ఐక్యత వైపు నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహిళల గౌరవానికి సాంప్రదాయాల పరిరక్షణకు వారు చేసిన కృషి ప్రజల్లోకి తీసుకెళ్లి వారి ఆశయాలను సాధించాలని, సేవాలాల్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగావత్ రుక్మిణిహరికిషన్‌నాయక్, గంగావత్ కిషన్‌నాయక్, గంగావత్ శ్రీనివాస్‌నాయక్, మాలోతు కౌసల్య, గంగావత్ వెన్నెల, మాన్సింగ్, బీఖ్యా, సురేష్, రాజు, బోజ్యా నాయక్, సీతారాములు, మెగ్యా, రామ్‌చంద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి

బయ్యారం, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మైనార్టీ నాయకులు సయ్యద్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేశారని, గ్రామస్థాయి వరకు విద్యావ్యవస్థను తీసుకెళ్లారని పేర్కొన్నారు.

## పాస్‌పోర్ట్ పోయినది

బానోత్ వెంకటేష్, తండ్రి పేరు కృష్ణ, నివాసం: ఇల్లందు. నా పాస్‌పోర్ట్ నంబర్ X6200249.ది. 10.02.2026న అద్దె ఇంటి నుండి సొంత ఇంటికి సామాన్లు తరలిస్తుండగా నా పాస్‌పోర్ట్ తప్పిపోయింది.ఎవరైనా దొరికిన దయచేసి ఈ ఫోన్ నంబర్ 8886014320 కు సమాచారం ఇవ్వగలరు.

# ఫాల్గుణమాసంలో నదీ హారతి ఎంతో విశిష్టమైంది

**- గౌతమీ బ్రాహ్మణ పురోత సంఘం అధ్యక్షులు**

**- నేత్రపర్వంగా సాగిన నదీహారతి**

భద్రాచలం, ప్రభాతవార్త:





ఫాల్గుణమాసంలో నదీ హారతి ఎంతో విశిష్టమైందని గౌతమీ బ్రాహ్మణ పురోత సంఘం అధ్యక్షులు రామవజ్జుల రవికుమార్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని గోదావరి నది ఒడ్డున జరిగిన నదీహారతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ పాల్గుణ పౌర్ణమికి శ్రీరామచంద్రుడుకి పెండ్లి కుమారునిగా అలంకరిస్తారని, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కూడా పాల్గుణ పౌర్ణమి నాడు నిర్వహిస్తారని, హోలీ పండుగ కూడా ఈ రోజే జరుగుతుందని, పాల్గుణ మాసంలో నిర్వహించు గృహప్రవేశం మొదలగు శుభకార్యాలలో పాలు పొంగిన విధంగా మీ కుటుంబాలు అభివృద్ధి చెందాలని కుటుంబ పెద్దలు ఆశీర్వదించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పాల్గుణ శుద్ధ పంచమి ఆదివారం దివ్య క్షేత్రం భద్రాద్రిలో నిర్వహిస్తున్న గోదావరి హారతి కూడా చాలా విశిష్టమైనదన్నారు. అనంతరం గణపతి పూజ, దీపోత్సవం భక్తులచే సృష్టింప చేసి, పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి గోదావరి నదికి హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, కృష్ణమాచార్య, కారంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సమేత శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వలస గొత్తి కోయ గ్రామాన్ని సందర్శించిన సీఐ వెంకటప్పయ్య

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం చత్తీస్గడ్ సరిహద్దు వలస గొత్తి కోయ గ్రామమైన మానెగట్టు గ్రామాన్ని దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య తన సిబ్బందితో కలిసి ఆదివారం సందర్శించారు ఈ సందర్భంగా మానుగట్ట గ్రామ ప్రజలతో సమావేశమై అక్కడ ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సిఐ గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు తలెత్తినా స్థానిక పోలీసులను సంప్రదించాలని సమస్యలు పరిష్కరించేందుకు పోలీసులు ముందు ఉంటామని వారికి తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను సి ఐ దృష్టికి తీసుకువెళ్లారు గ్రామంలో విద్యుత్ సమస్యలు త్రాగునీటి సమస్యలు ఉన్నాయని తెలిపారు సంబంధిత అధికారులతో సంప్రదించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడతామని గ్రామస్తులకు దుమ్ముగూడెం సిఐ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఫంక్షన్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

దుమ్ముగూడెం . ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీ నగరం ములకపాడు గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన ఎస్ వి కే కన్వెన్షన్ ఫంక్షన్ హాలును భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భద్రాచలం స్వాతి చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ రాజశేఖర్ బాలాజీ పలువురు లక్ష్మీ నగరం గ్రామస్తులు పరిసర ప్రాంత వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం నందు ప్రథమ ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల కు సర్వం సిద్ధం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 25వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు మొట్టమొదటి సారిగా సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగనున్నాయని ఈ పరీక్ష కేంద్రంలోప్రథమ సంవత్సరంలో 215 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 163 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారనీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు త్రాగునీరు మరియు మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాట్లు చేశామని ఆమె తెలిపారు పరీక్షలు నిర్వహణలో భాగంగా ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి మరియు డిపార్ట్మెంట్ అధికారిగా ఎన్ సత్యేంద్ర కుమార్ ను ఇంటర్మీడియట్ ఉన్నతాధికారులు నియమించినట్లు ఆమె తెలిపారుపరీక్ష కేంద్రానికి చుట్టు ప్రక్కల 100 మీటర్లు 144 సెక్షన్ లో అమలులో ఉంటుందని ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

## నేడు గిరిజన దర్బార్, ప్రజావాణి

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నేడు గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ తెలిపారు. ఉదయం 10.30 గంటల కల్లా అధికారులు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరు కావాలని పీవో ఆదేశించారు. అలాగే గిరిజనులు అందజేసే వినతిపత్రాలను స్వీకరించనున్నారు. అదేవిధంగా తహసీల్దారు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## ముగిసిన భద్రాద్రి కళాభారతి నాటకోత్సవాలు

**- హాస్య నటులు గౌతమ్‌రాజ్, సినీ నటి తనూజకు ఆత్మీయ సత్కారం**

**- ప్రేక్షకులను అలరించిన రమేష్ మిమిక్రీ**

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:

భద్రాచలంలో భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 24వ అంతర్‌రాష్ట్ర నాటకోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. తొలుత పట్టణంకు చెందిన చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆత్మీయ సత్కారంలో భాగంగా సినీ నటులు గౌతమ్‌రాజ్, సినీ నటి తనూజ, తోటమల్ల సురేష్‌బాబులను ఆత్మీయ సత్కారం నిర్వహించారు. అలాగే కొత్తగూడెంకు చెందిన మిమిక్రీ ఆర్టిస్ట్ రమేష్ మిమిక్రీ ప్రేక్షకులను అలరించింది. అనంతరం రమేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్, పరిమి శ్రీనివాసరావు, వనమా కిరణ్, తోటమల్ల బాలయోగి, నాటకోత్సవాల నిర్వాహకులు అల్లం నాగేశ్వరరావు కె.నరసింహారావు, కన్వీనరు యేగి శివ శంకర్‌నాయుడు, జి.రామరాజు, టి.రమేష్‌బాబు, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు




## భద్రాద్రి రామయ్య దర్శనంకు పోటెత్తిన భక్తులు

**- రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం**

భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో క్యూలైన్లన్ని ఉదయం భక్తులతో నిండిపోయాయి. అలాగే అంతరాలయంలో స్వామి వారికి ఆర్జిత సేవలో భాగంగా ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. అదేవిధంగా నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనంను వైదిక బృందం నిర్వహించారు.

## ఖేలో ఇండియా గిరిజన క్రీడల ఫేజ్2కు ఎంపికైన భద్రాద్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:



భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇర్పా ఆనంద్, కొమరం అశ్విత్ దొరలు ఢిల్లీలో జరిగిన ఖేలో ఇండియా గిరిజన క్రీడల పోటీల్లో భాగంగా విలువిద్య పోటీల్లో పాల్గొన్నారు. ఎలిమినేషన్ రౌండ్‌లో 4వ స్థానం సాధించి చత్తీస్గఢ్‌లో జరిగే ఫేజ్1 క్రీడల కోసం అర్హత సాధించారు. దీంతో వీరిని కళాశాల ప్రిన్సిపాల్ జాన్‌మిల్టన్ అభినందించారు. అలాగే పిడి డాక్టర్ ఎం కిరణ్ కుమార్ విద్యార్థులను అభినందిస్తూ పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు.

## స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ లో భద్రాద్రి జిల్లాకు రెండు రజిత పతకాలు

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:



సీఎం కప్ సెకండ్ ఎడిషన్ లో భాగంగా స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ లో భద్రాద్రి జిల్లాకు రెండు రజిత పతకాలు లభించాయని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి తెలిపారు. సీఎం కప్ సెకండ్ ఎడిషన్లో భాగంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వారు 57 కేజీల విభాగంలో బట్టు శ్వేతకు రజిత పతకం, 76 కేజీల విభాగంలో కంబాల అక్షిత కు రజిత పతకం, సాధించినట్లు పేర్కొన్నారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి మల్లేష్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, బోగాల శ్రీనివాస రెడ్డిలు అభినందించారు.

# బీజేపీ ఆధ్వర్యంలోప్రశిక్షణ మహా అభియాన్..

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 జిల్లాస్థాయి కార్యాశాల సమావేశము జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు వరంగల్ జిల్లా ఇంచార్జ్ కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా సంస్థాగత ఇంచార్జ్ విజయచంద్రారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలు జరిగిన తర్వాత శిక్షణ తరగతులు నిర్వహించటం సాధారణమని అందులో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులు కు సంబంధించి జిల్లాస్థాయి కార్యశాల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను పార్టీ విధానాలను ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త తెలుసుకోవాలని అదేవిధంగా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపితం చేయాలని, ప్రతి మండల కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించాలని, అదేవిధంగా బిజెపి సిద్ధాంతాలని విధివిధానాల్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేసే బాధ్యత ప్రతి కార్యకర్తది అని కావున బిజెపి కార్యకర్తలు అందరూ త్వరలో జరగబోయే మండల స్థాయిశిక్షణ తరగతులలో పాల్గొనాలి అని అన్నారు. ముఖ్యఅతిథిగా వచ్చిన శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ ఈ దేశ సంస్కృతి ,విలువలను సాంప్రదాయాలను, ఈ జాతి ఔన్నత్యాన్ని, ఐక్యతను కాపాడటం కోసమే ఏర్పాటు చేసినటువంటి పార్టీ అని అటువంటి పార్టీలో పని చేయటం ప్రతి కార్యకర్త గర్వపడాలని అన్నారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ , పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలకు అనుగుణంగా నేడు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వము పనిచేస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క పౌరుడు వినియోగించుకోవాలని అదేవిధంగా బిజెపి కార్యకర్తలు ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటీవల



మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెం నాలుగవ డివిజన్ నుండి గెలిచిన చెరుకు భాగ్యలక్ష్మి ని, అశ్వరావుపేట మున్సిపాలిటీ 17వ డివిజన్ నుండి గెలిచిన పామ్మి డి గీతా శ్రీ ను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంస్థ గత ఇంచార్జ్ విజయచంద్రారెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ జంపా సీతారామరాజు, పినపాక నియోజకవర్గ బిజెపి కంటెస్ట్ అభ్యర్థి పోడియం బాలరాజు, ప్రశిక్షణ అభియాన్ జిల్లా కన్వీనర్ భోగి కృష్ణ, కో కన్వీనర్లు ముకుంద రెడ్డి, డాక్టర్ వెంకట్ రాథోడ్, కేతిగాని కుమారి, పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణలో నేతాజీ ఆశయ సాధనకు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సభ్యత్వ నమోదు

**పాల్వంచ టౌన్ , ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
స్వేచ్ఛ, సమానత్వాల సమరయోధుడు,అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కలలు కన్న సాధికారత సాధనకు తెలంగాణలో మరో పోరాటం అవసరమని ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు వ్యాఖ్యానించారు.ప్రస్తుత రాజకీయాల్లో స్వార్థం, కుటుంబ రాజకీయాలు,మత రాజకీయాలు యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయని,ముఖ్యంగా తెలంగాణలో యువతకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతోందని పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా యువతకు సంబంధించిన విద్య,ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో కార్యచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయకపోవడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు.దేశానికి వెన్నెముక అయిన రైతాంగం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న నేతాజీ సంకల్పాన్ని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి నాయకత్వంలో రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులు పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత రాజకీయాల్లో ధనం ప్రధానంగా మారడంతో ఇప్పటివరకు పూర్తిస్థాయి సంస్థాగత నిర్మాణం చేపట్టలేకపోయామని నాయకులు తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో సామాజిక తెలంగాణలో రాజ్యాధికార సమానత్వం, అణగారిన వర్గాలకు అధికారం అందించేందుకు సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు ప్రకటించారు. నేతాజీ ఆశయాలకు అనుగుణంగా పట్టణ,గ్రామ స్థాయిలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇంటింటికీ నేతాజీ కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. యువత ఆలోచనలు గ్రామాభివృద్ధికి దోహదపడే అవకాశముందని, రాజకీయ ప్రవేశం రాబోయే తరానికి ఆదర్శమవుతుందని ఈ సందర్భంగా యువతను రాజకీయాల్లోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు ఫార్వర్డ్ బ్లాక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు బుడగం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# పాల్వంచలో ప్రైవేట్ ఆసుపత్రులపై డీఎంహెచ్వో ఆకస్మిక తనిఖీలు

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**
జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి (డీ యం హె ఓ) డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదివారం నాడు పాల్వంచ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ నిబంధనలు, చట్టపరమైన ప్రమాణాలు పాటిస్తున్నాయో లేవోని ఈ తనిఖీల్లో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యాలకు పలు ఆదేశాలు జారీ చేశారు. రిసెప్షన్ వద్దగానీ,ఆసుపత్రి ముందు భాగంలోగానీ ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఈ క్రింది వివరాలను ప్రదర్శించాలని సూచించారు: అందించే సేవల తాజా ధరల జాబితా అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలు విధుల్లో ఉన్న వైద్యుల పేర్లు, అర్హతలు,రిజిస్ట్రేషన్ వివరాలు చెల్లుబాటు అయ్యే ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ అనుమతి పత్రం కాలుష్య నియంత్రణ బోర్డు అనుమతి పత్రం అగ్నిమాపక పరికరాల (ఫైర్ సేఫ్టీ) చెల్లుబాటు సర్టిఫికెట్తనిఖీల్లో రెండు ప్రైవేట్ ఆసుపత్రులు పై వివరాలు పూర్తిగా ప్రదర్శించడంలో విఫలమైనట్లు గుర్తించారు.ఈ లోపాలపై సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యాలకు




నోటీసులు జారీ చేశారు.నిర్దిష్ట గడువులోగా వివరణ సమర్పించాలని, లోపాలను సరిదిద్దుకోవాలని ఆదేశించారు. గడువులోగా సరిదిద్దుకోని పక్షంలో చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని డాక్టర్ తుకారాం రాథోడ్ హెచ్చరించారు.

# ఘనంగా అమర గాయకులు ఘంటసాల వర్ధంతి వేడుకలు

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:**
భద్రాచలంలో ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర గాయకులు ఘంటసాల వర్ధంతి వేడుకలు నిర్వహిచారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఇలాంటి సంగీత కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. అధిక సంఖ్యలో సంగీత ప్రజలు పాల్గొని ఇలాంటి కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, డాక్టర్ పి. విజయరావు, డాక్టర్ స్పందన, డాక్టర్ ప్రమీలరాణి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, యేగి సూర్యనారాయణ, గోళ్ల భూపతిరావు పాల్గొన్నారు.




# ధనము కంటే ప్రజాబలమే గొప్పది

**- సన్మానాలు బాధ్యతను పెంచుతుంది**

**- నెహ్రూ బస్తి ప్రజల ఆధ్వర్యంలో కార్పొరేటర్ పద్మకు సన్మానం...**

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



కార్పొరేషన్ పరిధిలోని రామవరం 16వ డివిజన్ లోని నెహ్రూ బస్తి ప్రజల ఆధ్వర్యంలో ఆ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ వెంకటేశ్వర్లను ఘనముగా సన్మానించారు. ఆదివారం నెహ్రూ బస్తి ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా కార్పొరేటర్ మునిగడప పద్మ మాట్లాడుతూ... ఈ డివిజన్ ప్రజల ఆదరాభిమానాలను, నెహ్రూ బస్తి ప్రజల ఆత్మీయతకు మేము జీవితాంతం రుణపడి ఉంటామని ఆమె అన్నారు. ధన బలము కంటే, ప్రజా బలమే గొప్పదని గత మూడు పర్యాయాలు డివిజన్ ప్రజలు మాకు విజయాన్ని అందించి నిరూపించారని అన్నారు. ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో నని ఆమె ఉద్వేగ భరితంగా మాట్లాడారు. గెలుపు,సన్మానాలు అనేటివి ప్రజల్లో ఇంకా మా బాధ్యతను పెంచుతాయని ఆమె అన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల సాధనలో మా వంతు ప్రయత్నం చేసి ఈ డివిజన్ సంక్షేమానికి, అభివృద్ధికి ప్రజల ఆశయాలకు, ఆకాంక్షకు కట్టుబడి మా బాధ్యతలను నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ భార్యాభర్తల ప్రతిమతో కూడిన కేకును ముద్రించి కట్ చేయించి బస్తివాసులు వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బస్తీ పెద్దలు సావిత్రమ్మ, సుమిత్ర ,గాయత్రి ,సరోజ, మేరక్క ,బేబీ, బత్తుల పద్మ ,శ్రీలక్ష్మి ,లావణ్య, మాణిక్యమ్మ, శాంత, సింధు, నాయకులు ఓం నారాయణ, గంగరాజు, తీట్ల దివాకర్, గడిదాసు కుమార్, సుధాకర్, రాజేష్ ,మండేలా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీజ బర్త్ డే సందర్భంగా పరీక్ష ప్యాడ్‌ల బహుకరణ...

**బోనకల్, ప్రభాతవార్త :** పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య కుమార్తె శ్రీజ పుట్టినరోజు సందర్భంగా ఆళ్ళపాడు హైస్కూల్ లోని పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను బహుకరించారు. ఆదివారం శ్రీజ బర్త్ డే. కాగా శనివారం సాయంత్రం ఈ బహుకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య మాట్లాడుతూ బర్త్ డే సందర్భంగా అనవసర జల్సా ఖర్చులు చేసే బదులు ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా సమాజంలో ఎంతో కొంత మార్పు తీసుకురావచ్చున్నారు. ఆళ్ళపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ద్వారా సమాజంలో మంచి అలవాట్లను పెంచవచ్చున్నారు. పదోతరగతిలో ప్రధమ స్థానం పొందినవారికి రెండు వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ స్టాఫ్ శ్రీజ తల్లిదండ్రులకు చిరు సత్కారం చేశారు.



# ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరావు

**బోనకల్, ప్రభాతవార్త :** మండలం మోటమర్రి గ్రామంలో ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభోత్సవం చేశారు. గృహ లబ్ధిదారులైన నాగేశ్వరరావు దంపతులకు అభినందనలు తెలియజేసిన మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్. రాయనపేట సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో మధిర శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో మంజూరు చేయబడిన ఇందిరమ్మ గృహాలను త్వరగా నిర్మించుకొని గృహప్రవేశాలు త్వరగా చేసుకోవాలని ఇందిరమ్మ లబ్ధిదారులను ఆయన కోరారు త్వరలో రెండవ విడత కూడా ఇందిరమ్మ గృహాలు మంజూరు అయితాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి మోటమర్రి సర్పంచ్ మర్రి సురేష్. మాజీ సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద వెంకటేశ్వర్లు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్. మంద కవి.చంటి. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.






# సీతారామ ప్రాజెక్టు కాలువ పనులకు భూమి పూజ

**పెనుబల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ 6 కు సంబందించిన కాలువ పనులకు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాలువ పనులు ప్రారంభించడం ఆనందదాయకమని అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు కృషి, మంత్రి బట్టి పొంగులేటిల సహకారంతో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసుకున్నామని ఆమె అన్నారు. రూ. 327 కోట్లు వ్యయంతో 39 కిలోమీటర్లు కాలువ నిర్మాణం చేపట్టి 58,095 ఎకరాలు నీరు పుష్కలంగా అందుతుందని అన్నారు. ఈ కాలువ నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ రిజ్వాన కరిముల్లా, ఎమ్మార్వో, ఎంపీడీఓ, నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ఈ, ఈఈ, డిఈ, జెఈ, కేఎన్ఆర్ జిఎం జాషువా, పీఎం జనార్ధన్, పెనుబల్లి



మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, చంద్రాపురం గ్రామ రైతులు,గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కాటారంలో ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష...

- 319 మంది విద్యార్థులు హాజరు..
- విద్యార్థులకు పులిహోర ప్యాకెట్ల పంపిణీ..
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉత్సాహంగా

గురుకుల సెట్2026

**కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని స్థానిక గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ఆదివారం తెలంగాణ గురుకులాల ప్రవేశ పరీక్ష అత్యంత ప్రశాంతంగా ముగిసింది.ఈ పరీక్షకు సంబంధించి మొత్తం 338 మంది విద్యార్థులను కేటాయించగా, వారిలో 319 మంది హాజరయ్యారు. 19 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ (ప్రిన్సిపాల్) ఆసనాడ మాధవి, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ బంద్యాల రాజశ్రీ, అబ్జర్వర్ (ఆర్.సి.ఓ) టి. హరిసింగ్ సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థుల పట్ల కళాశాల యాజమాన్యం మానవత్వాన్ని చాటుకుంది. పరీక్ష ముగిసిన అనంతరం విద్యార్థుల కోసం ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, డిప్యూటీ వార్డెన్ రాజబాబు ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు పి.డి. మహేందర్, పి.ఇ.టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొని విద్యార్థులకు సేవలందించారు. అధికారుల సమన్వయంతో పరీక్ష సజావుగా సాగడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# మేడారం వనదేవతలను దర్శించుకున్న టీఎన్ఎంవి ఎస్ హైదరాబాద్ ఇంచార్జ్ బీరెల్లి రజిని కుమార్

**కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి గాంచిన ములుగు జిల్లా మేడారం సమ్మక్కసారలమ్మ జాతరను ఆదివారం టీఎన్ఎంవిఎస్ హైదరాబాద్ ఇంచార్జ్ మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీరెల్లి రజిని కుమార్ దర్శించుకున్నారు. తన సహచర నాయకులు కాయిరీ రాజశేఖర్, డోంగిరి శేఖర్, మరియు టిల్లులతో కలిసి వచ్చిన ఆయన, వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. దర్శనం అనంతరం రజిని కుమార్ గారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వనదేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడల్లో జిల్లా క్రీడాకారుల మెడల్స్..

- అసోసియేషన్ నేతల హర్షం...

**కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**




హనుమకొండ జవహర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ అథ్లెటిక్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు మెడల్స్ సాధించడం పట్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, కార్యదర్శి పూతల సమయ్యలు హర్షం వ్యక్తం చేశారు.అండర్16 షాట్ పుట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సమన్విత, అండర్18 లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్ గెలుచుకున్న అన్వితలతో పాటు పలు విభాగాల్లో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు ఆదివారం మెమోంటోలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

- ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి...

ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు క్రీడల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించి, గ్రామీణ మారుమూలాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభలను వెలుగు చూపిస్తున్నారని అధ్యక్షులు పంతకాని సమ్మయ్య తెలిపారు. రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి మాట్లాడుతూ.. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన 1600 మంది అథ్లెట్లకు పలు ఈవెంట్లలో పోటీలు నిర్వహించి, విజేతలను అభినందించారని, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీలు నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, డివిజన్ అధికారి అశోక్, క్రీడా భిమానులు నవీన్ రావు, రామ్ నారాయణ, మధుకర్, లక్ష్మణ్ తదితరులు విజేత క్రీడాకారులను అభినందించి, మెడల్స్ పంపిణీలో పాల్గొన్నారు.



# పసికందు మృతికి కారణమైన అగ్రకుల అహంకారులను ఉరితీయాలి...

**మహాదేవపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మెర మల్లన్న జాతరలో రజక కులస్తులపై అమానుషంగా దాడి చేసి, రెండు నెలల పసిపాప మృతికి కారణమైన అగ్రకుల అహంకారులపై తక్షణమే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత డిమాండ్ చేశారు. ఆదివారం మహాదేవపూర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.శ్రీనివాస్ నేత కథనం ప్రకారం.. కొమ్మెర మల్లన్న జాతరలో దైవదర్శనం కోసం రజక కులస్తులైన గణేష్, చంద్రకళ, మోనికలు తమ పసిపిల్లలతో కలిసి క్యూలైన్ లో నిలబడ్డారు. ఆ సమయంలో అక్కడి నిర్వాహకులు దర్శనం కోసం అక్రమంగా డబ్బులు డిమాండ్ చేశారు. “డబ్బులు ఎందుకు ఇవ్వాలి?“ అని ప్రశ్నించినందుకు, అధికార పార్టీ సర్పంచ్ తుకారాం రెడ్డి ఆధ్వర్యంలో అతని అనుచరులు సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డిలు అగ్రకుల అహంకారంతో రెచ్చిపోయారు. బాధితులను కొబ్బరికాయలు కొట్టే గదిలోకి తీసుకెళ్లి బంధించి విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ క్రమంలో మానవత్వం మరిచి రెండు నెలల పసికందును కిందపడేసి కాళ్లతో తొక్కడంతో ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది.ఈ ఘోరంపై ఫిర్యాదు చేసేందుకు బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, అప్పటికే అక్కడ ఉన్న సర్పంచ్ తుకారాం రెడ్డి తన పలుకుబడితో వారిని బయటకు గెంటివేయించారని శ్రీనివాస్ నేత ఆరోపించారు. రాజకీయ ఒత్తిళ్ల వల్ల పోలీసులు ఫిర్యాదు కాపీని మాయం చేసి, కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తూ నిందితులను కాపాడుతున్నారని ఆయన మండిపడ్డారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ కేసు విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, పసికందు మరణానికి కారణమైన సర్పంచ్ తుకారాం రెడ్డి మరియు అతని అనుచరులకు మరణ శిక్ష (ఉరిశిక్ష) అమలు చేయాలని,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరుగుతున్న నిరంతర దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు బీసీ సంక్షేమ సంఘం అండగా ఉంటుందని, నిందితులను కఠినంగా శిక్షి ంచకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# గారేపల్లిలో వైభవంగా సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు..

**బాణక్యాటారం , ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో, నిష్ఠతో నిర్వహించారు. బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు ఎల్. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బంజారా సోదరీసోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ఉప సర్పంచ్ కొండగొర్ల బాణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అహింస, శాంతి, పర్యావరణ పరిరక్షణను బోధించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం బంజారా పెద్దలు మేరమా యాడీని, సేవలాల్ మహారాజ్ ను దర్శించుకుని.. ప్రతి బంజారా కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల పాటు వర్ధిల్లాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అజ్మీరా రవీందర్, రాములు నాయక్, దేవ నాయక్, హరి నాయక్, రాజు నాయక్, కిషన్ నాయక్, గోపీ నాయక్, రామ్ సింగ్ నాయక్, రవి నాయక్, స్థానిక డాక్టర్ల బృందంతో పాటు మహిళలు, వారి కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు. గిరిజన సంప్రదాయ నృత్యాలు, ఖిజై సేవలాల్.. జై బంజారాఖి నినాదాలతో గ్రామం మారుమోగింది.

# క్రీడలకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తాను: కలెక్టర్

## - కలెక్టర్‌ని కలిసిన నూతన కమిటీ సభ్యులు

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ని జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కమిటి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం భద్రాద్రి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుజారి వెంకట్ సైక్లింగ్ గేమ్ జిల్లాలో అభివృద్ధి కొరకు సైకిల్స్ మరియు ట్రాక్స్ గురించి కలెక్టర్ గారితో చెర్చించడం జరిగింది. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి 20 సైకిల్స్ ను మంజూరు చేయమని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.బాబ్జి,సెక్రటరీ వి.వి.జి కృష్ణ, జాయింట్ సెక్రటరీలు



చిన్నవెంకట్,బాబురావు , నరసింహారావు,షఫీ, ట్రేజరర్ నరేష్ , చీమల రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

# బంజారాల ఆరాధ్య దైవాలకు ఆలయాలు నిర్మించాలి...

## - సమస్యలు పరిష్కరం కోసం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడికి వినతి

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులోని ఆయన నివాస గృహంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన బంజారాలు అధిక సంఖ్యలో నివసిస్తున్నారని, బంజారాలు ఇష్ట దైవాలుగా కొలిచే సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీశ్రీశ్రీ సాతి భవాని అమ్మవార్లకు జిల్లా వ్యాప్తంగా ఎటువంటి ఆలయాలు లేవన్నారు. జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సాతి భవాని, సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని ఏర్పాటు చేయుటకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. అంతేకాక ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధులు, అన్ని అనుమతులు ఇప్పించవలసినదిగా విన్నవించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బంజారా గిరిజనుల చరిత్రను తెలియపరిచే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయాలని, బంజార సంస్కృతి సాంప్రదాయాలను



భావితరాల వారికి అందించేందుకు జిల్లా కేంద్రంలో బంజారా మ్యూజియం ఏర్పాటు చేయాలన్నారు. లక్షీ ్మదేవిపల్లి మండలంలోని ఇల్లందు క్రాస్‌రోడ్ వద్ద ప్రధాన రహదారి కూడలిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు జాటోత్ ఠాను నాయక్ విగ్రహాన్ని మార్చి 20వ తేదీన ఆయన వర్ధంతి సమయానికి ఏర్పాటు చేసి అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెం.3 ని పునరుద్ధరించి స్థానిక గిరిజనులతోనే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. షెడ్యూలు ఏరియా ప్రాంతంలో 1/70 యాక్ట్, పిసా చట్టం, ఎల్‌టీఆర్ చట్టాలను పకడ్బంధీగా అమలు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన హుస్సేన్ నాయక్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి గుగులోత్ కేశవ్ నాయక్, కో కన్వీనర్లు గుగులోత్ బద్రునాయక్, ధరవాత్ కృష్ణనాయక్, జాటోత్ భరత్, లావుడ్య హనుమంతు, ఖమ్మం జిల్లా మంచుకొండకు చెందిన రైతులు లింగ, మంగ్య, భీముడు, రాజు, హనుమ, చందా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి దర్శనంతో భక్తుల సందడి

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**



శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పరిసర గ్రామాలు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు బోనాలు, మొక్కులు



సమర్పించారు. ఈ సందర్భంగా కాశీ విశ్వేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు తలనీలాలు, ఒడిబియ్యం, చీరలు సమర్పించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, ఉచిత పులిహోర వితరణ, మంచినీటి వసతి కల్పించారు. ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు బాలినేని నాగేశ్వరరావు, సభ్యులు పర్యవేక్షి ంచారు.

# అబుల్ కలాం ఆజాద్‌కు మైనారిటీ నాయకుల నివాళి

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి ఆధ్వర్యంలో ఆయన కార్యాలయం లో ఆదివారం అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నయీమ్ ఖురేషి మాట్లాడుతూ... అబుల్ కలాం స్వాతంత్రం తరువాత మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి గా సేవలు అందించారని గుర్తు చేశారు. దేశం లో విద్యారంగానికి తొలి విద్యా శాఖ మంత్రిగా ఆయన ఎనలేని సేవలు అందించారని మోలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమర యోధుడని అతను అసలుపేరు "మొహియుద్దీన్ అహ్మద్", ఖిఅబుల్ కలాంఖి అనేది బిరుదు, ఖిఆజాద్ఖి కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడని అతను ప్రఖ్యాత పండితుడని మోలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్,



ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడని భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా సేవలందించారని నయీమ్ ఖురేషి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ ఖలీల్, డాక్టర్ షైక్ ఖాదర్, ఎం.డీ వసీమ్ సీనియర్ జర్నలిస్ట్ ఎం.యే వాహాబ్, ఎండీ షరీఫ్, సైద్ తాజుద్దీన్, ఎండీ జమాల్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ప్రశాంతంగా అంతర్గత అభ్యర్ధుల వ్రాత పరీక్ష

## - 126 మందికి గాను 113 మంది హాజరు...

**కొత్తగూడెం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్) ఈ2గ్రేడ్ పోస్టులను అంతర్గత అభ్యర్ధులతో భర్తీ చేయుటకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. ఆసిస్టంట్ ఇంజనీర్(సివిల్) ఈ2గ్రేడ్ 4 ఖాళీ కు గాను అర్హులైన ఖి126ఖి మంది అభ్యర్ధులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఖి113ఖి మంది అభ్యర్ధులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్), వెల్ఫేర్, సిఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సి ఏ.జే.ఎం మురళీధర రావు, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్ లు పర్యవేక్షి ంచి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(పర్సనల్), వెల్ఫేర్, సిఎస్ఆర్, సెక్యూరిటీ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సి ఏ.జే.ఎం మురళీధర రావు, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాలరావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, డివై.మేనేజర్(ఐటి) ఎన్.చంద్ర శేఖర్, విజిలెన్స్ ఆఫీసర్లు కె. జగదీష్ కుమార్, కే.రామకృష్ణ, సీనియర్ పిఓ పి.కాంతారావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న రజాక్...

**రుద్రంపూర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ఐఎన్టీయూసీ యూనియన్ నాయకులు పీవీకే 5 షాఫ్ట్ ఫిట్ కార్యదర్శి చిలుక రాజయ్య కుమారుడు డాక్టర్ హరీష్, డాక్టర్ నేహా అంజుమ్ ల వివాహము శ్రీ కనకదుర్గ టెంపుల్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి నాయకులతో కలిసి కొత్త దంపతులకు ఆశీర్వదించడం జరిగింది.

# ఘనంగా ముగిసిన ఫ్రెండ్లీ కప్-2026 షటిల్ టోర్నమెంట్

**- ఓపెన్ విభాగంలో డా.ప్రహ్లాద్ - సిద్దార్థ్ జంట విజయం**

**- రాష్ట్రవ్యాప్తంగా 100 జట్లు హోరాహోరీ పోటీ**



**ఖమ్మం స్పోర్ట్స్ అండ్ కల్చరర్ ప్రభాతవార్త:**

ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా గత రెండు రోజులుగా నిర్వహించిన ఫ్రెండ్లీ కప్-2026 షటిల్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. రాష్ట్రంలోని పలు పట్టణాల నుంచి సుమారు 100 జట్లు పాల్గొని ఉత్కంఠభరిత పోటీలు నిర్వహించారు. ఓపెన్ విభాగంలో సీక్వెల్ క్లబ్ ఖమ్మానికి చెందిన డా. ప్రహ్లాద్-సిద్దార్థ్ జంట అద్భుత ఆటతీరుతో విజేతలుగా నిలిచింది. మెన్స్ 35+ విభాగంలో జూబ్లీ క్లబ్‌కు చెందిన టీ. శ్రీను-ఏ. సుదర్శన్ జంట విజయం సాధించగా, వరంగల్‌కు చెందిన సతీష్-ఆర్. షఫీ రన్నర్స్‌గా నిలిచారు. 45+ విభాగంలో వరంగల్‌కు చెందిన రజనీకాంత్-రవికిరణ్ జంట విజేతలుగా నిలవగా, హైదరాబాద్ వి స్పోర్ట్స్ జట్టుకు చెందిన వేణుగోపాల్-పీ.ఎం. కార్తీక్ రన్నర్స్‌గా నిలిచారు. 50+ విభాగంలో కరీంనగర్‌కు చెందిన కె. జితేందర్ రెడ్డి-ఎం. కిరణ్ కుమార్ విజేతలుగా నిలిచారు. వరంగల్ జట్టుకు చెందిన కె. సతీష్ రెడ్డి-ఎం. సతీష్ కుమార్ రన్నర్స్‌గా నిలిచారు. 55+ విభాగంలో వరంగల్‌కు చెందిన డా. వెంకట్-పూర్ణ జంట విజేతలుగా నిలవగా, కరీంనగర్‌కు చెందిన కె. ప్రభాకర్ రెడ్డి-బి. జగన్ రన్నర్స్‌గా నిలిచారు. 60+ విభాగంలో ఎస్‌పి స్టేడియం ఖమ్మానికి చెందిన సైదయ్య కూరుకుల-నల్లమోతు రఘు జంట విజేతలుగా నిలిచింది. జూబ్లీ క్లబ్ ఖమ్మానికి చెందిన కోటయ్య-ఖాజా జంట రన్నర్స్‌గా నిలిచింది. టోర్నమెంట్ చైర్మన్‌గా అదనపు ఎస్పీ గంటా వెంకటరావు, కార్యదర్శిగా వి. చంద్రశేఖర్, ఖజానాదారుగా జట్ల శ్రీనివాసరావు వ్యవహరించారు. విజేతలకు ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ బహుమతులు అందజేశారు. క్రీడాకారుల ప్రతిభ, క్రమశిక్షణ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను క్రీడాభిమానులు అభినందించారు.








## మార్చి 31లోగా రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలి

**- చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మీ**

**ఖమ్మం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

మార్చి 31లోగా కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు యం. విజయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి ధరఖాస్తులు కోరుతుందని, ఈ అవార్డులు చేనేత కళాకారులు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అవార్డు గ్రహీతలకు 25 వేల రూపాయల నగదు బహుమతి, చేనేత శాలువ, మెమెంటో, మెరిట్ సర్టిఫికెట్ తో సత్కరించనున్నట్లు, 2025 డిసెంబర్ 31 నాటికి చేనేత కళాకారులకు 30 సంవత్సరాల పైబడి వయస్సు, చేనేత రంగంలో 10 సంవత్సరములకు తగ్గకుండా అనుభవము, చేనేత డిజైనర్లు 25 సంవత్సరముల పైబడి వయస్సు, చేనేత డిజైన్స్ రంగములో 5 సంవత్సరములకు తగ్గకుండా అనుభవము కలిగి ఉండాలని అన్నారు. అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారము నింపి మార్చి 31, 2026 లోగా సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ హన్మకొండ కార్యాలయములో సమర్పించాలని ఆయన తెలిపారు.

## ఖమ్మంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో

# ట్రాఫిక్ పోలీసుల హల్చల్.!

**రోడ్డు మధ్యలో అడ్డంగా నిలబడి మరీ వాహనాలు అడ్డగింత**

**ట్రాఫిక్ నిబంధనలను పాటించని ట్రాఫిక్ పోలీసులు.**

**భారీగా ట్రాఫిక్ జామ్, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు.**





**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

ఖమ్మం నగరంలో ఆదివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు ప్రజలకే గాని తమకు పట్టవని హల్చల్ సృష్టించారు. సాధారణంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వాహనాలు ఆపేటప్పుడు కొన్ని నిబంధనలు, జాగ్రత్తలు పాటిస్తుంటారు పోలీసులు. కానీ ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు మాత్రం అందుకు భిన్నంగా ఖమ్మం నగరం లో ఎప్పుడూ రద్దీగా ఉండే ఓ జంక్షన్లో ప్రత్యేకంగా బ్యారిగేడ్ల ను ఏర్పాటుచేసి వాహనాలు ఆపడంతో ఆ ప్రాంతంలో కిలోమీటర్ మేర ఆదివారం రాత్రి ట్రాఫిక్ జామ్ అయింది. ఖమ్మం ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది స్థానిక ఇందిరానగర్ సెంటర్లో ఆదివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. సాధారణంగా రోడ్డు పక్కగా నిలబడి వాహనదారులను నెమ్మదిగా ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాల్సిన కొందరు సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు. రోడ్డు మధ్యలో నిలబడి వేగంగా వస్తున్న వాహనాలకు అకస్మాత్తుగా ఎదురు వెళ్లి వారిని ఆపడం, వెనుక నుంచి ఇతర వాహనాలు వస్తున్నాయనే ఆలోచన కూడా లేకుండా వాహనదారులను ఒక సైడ్ కు లాగి వేయడం అక్కడ కనిపించింది. మూకుమ్మడిగా ముగ్గురు, నలుగురు సిబ్బంది వాహనదారుల మీద పడడం, బలవంతంగా రోడ్డు మధ్యలో నుండి వారిని పక్కకు లాక్కు వెళ్లడం తో వెనుక వెళుతున్న వాహనదారులు సైతం అయోమయానికి గురై కొందరి వాహనాలు అదుపు తప్పాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించేటప్పుడు నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు సిబ్బంది వారే నిబంధనలకు నీళ్లు వదిలితే ఎట్లా అంటూ సాధారణ వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా వాహనాలు ఆ పడంతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని ఓ వాహనదారుడు ట్రాఫిక్ సిఐ సత్యనారాయణకు సూచించడంతో ఆయన సరి చేస్తానంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**ట్రాఫిక్ సిబ్బంది ఓవరాక్షన్.**

ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ సర్కిల్ వద్ద ఆదివారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో కొందరు ట్రాఫిక్ సిబ్బంది ఓవరాక్షన్ వాహనదారులకు తీవ్ర విసుగు తెప్పించింది. తాము డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామను కుంటున్నారో.? తీవ్రవాదులను పట్టుకుంటున్నామనుకుంటున్నారో.? తెలియనంతగా వాహనదారులతో తీవ్ర దురుసుగా ప్రవర్తించారు. వాహనం కనీసం పక్కకు తీసే సమయం కూడా ఇవ్వకుండా బలవంతంగా వారిని ఇద్దరు ముగ్గురు సిబ్బంది పక్కకు నడువు రా అంటూ వాహనదారులను బెదిరింపులకు గురి చేశారంటూ కొందరు వాహనదారులు తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని పట్టుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు సరే.. మద్యం సేవించకుండా ఇతర అత్యవసర పనులకు, హాస్పటల్స్ కు వెళుతున్న సాధారణ వాహనదారులు, బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ చోటు చేసుకుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. మరి నిబంధనలు ప్రజలకే నా.? పోలీసులకు వర్తించవా.? అంటూ కొందరు వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం

**- మణుగూరు ఏరియా ఎస్వో టూ జీఎం బి.శ్రీనివాసచారి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి పాఠశాలలో ఆదివారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ థింకింగ్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మణుగూరు ఏరియా ఎస్వో టూ జీఎం బి శ్రీనివాస చారి హాజరై వరల్డ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు రాబర్ట్ బాడెన్ పావెల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం



స్కౌట్స్ అండ్ గైడ్స్ పతకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ సామాజిక సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. యువతలో స్నేహభావం, సేవా దృక్పథం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరేందుకు ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా సింగరేణి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) ఎస్ రమేష్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కల్యాణి, గైడ్స్ టీచర్ బి.సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మణుగూరు - ఏదూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు మరమ్మతులు చేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:



మణుగూరు ఏదూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని, లైటింగ్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను, దుమ్ము, ధూళి నివారించి ప్రజల ఆరోగ్యాలను ప్రాణాలను కాపాడాలని కోరుతూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్తు, తదితర స్థానిక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:

స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోనిపోతిరెడ్డిపల్లి గ్రామం క్రింది గుంపు వాగుపై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. సుమారు 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనుల నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే స్థానిక గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, జానంపేట ఉపసర్పంచ్ దాట్ల రాజేష్, తోగూడెం సర్పంచ్, ఉప సర్పంచ్, ఉప్పాక సర్పంచ్ మట్ట బాబురావు, ఉప సర్పంచ్ కోడం రామ్మోహన్‌రావు, ఇ



బయ్యారం సర్పంచ్ సందీప్ రెడ్డి, వెంకట్రావు పేట సర్పంచ్ సుతారి సింధుజ, ఉపసర్పంచ్ మాటూరు రవీందర్, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గుట్టయ్య, అవ్వా నవీన్, తోలేం అర్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న స్నేహితులు

పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:

మండల పరిధిలోని పోతురెడ్డిపల్లి గ్రామానికి చెందిన పున్నం నాగమణి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. వైద్య ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న 2006 2007 పదవ తరగతి పూర్వ విద్యార్థులు స్పందించి మానవత్వం చాటుకున్నారు. తమ స్నేహితురాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తూ, ఆమె చికిత్స కోసం తమవంతు సహాయంగా 30,000 రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన పూర్వ స్నేహితుల దాతృత్వానికి నాగమణి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో స్నేహబంధం నిలబెట్టిన స్నేహితులు



చేయూతకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే రేగా

అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:



మొండికుంట గ్రామానికి సీనియర్ హమాలీ మేస్త్రి సామకూరి శంకరయ్య గుండెపోటుతో మరణించగా. వారి పార్థివ దేహానికి పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా హమాలి మేస్త్రిగా ఈ ప్రాంతంలో ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తూ, అందరికీ సుపరిచితుడిగా రైతులకు, వ్యాపారస్తులకు సేవలు అందించిన శంకరయ్య మృతి కార్మిక వర్గానికి తీరని లోటని వారు పేర్కొన్నారు. అనంతరం జరిగిన శంకరయ్య అంతిమ యాత్రలో మాజీ సర్పంచ్ మర్రిమల్లారెడ్డి, కాసరబాద శ్రీనివాస్ అంతిమ యాత్రలో పాల్గొని కొద్దిసేపు శంకరయ్య పార్థీవ దేహాన్ని, అతను గ్రామానికి, రైతులకు చేసిన సేవకు కృతజ్ఞతగా మోశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి, గ్రామ పెద్దలు పాటి మన్మధ రెడ్డి, రామగిరి భాస్కర్, బిక్షం రెడ్డి పడాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హమాలి మేస్త్రీ సామకూరి శంకరయ్య మృతి బాధాకరం

**- నివాళులు అర్పించిన సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు**

అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 22:

మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ హమాలి మేస్త్రి, మండలంలో ఉన్న హమాలి కార్మికులకు ఎంతోమందికి ఉపాధి కల్పించి మేస్త్రీలుగా తీర్చిదిద్దిన సామకూరి శంకరయ్య అనారోగ్య కారణంగా మృతి చెందడం బాధాకరమని. సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు అన్నారు. ఆదివారం ఉదయం వారి నివాసానికి వెళ్లి సామకూరి శంకరయ్య మృతదేహాన్ని సందర్శించి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం



వెంకటేశ్వర్లు, మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సర్వ కృష్ణ, దేవరపు దేవేంద్ర, దేవల్ల సంతోష్, వీపూరి శ్రీను, కోడి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 22:

అశ్వాపురం మండల కేంద్రంలోని గౌతమీ నగర్ తరంగిణి ఫంక్షన్ హాల్లో మోర్నినేని వెంకట సత్యనారాయణ రావు , చంద్రకళ దంపతుల కుమారుడు చందు హరీష్ సింధూజల వివాహ వేడుకలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి ,ఒరుగంటి రమేష్ బాబు, వేముల విజయ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కోరం కనకయ్య

- వైభవంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు

- రేపల్లెవాడలో లబ్ధిదారులతో కలిసి వేడుకలో పాల్గొన్న శాసనసభ్యులు

- ఏప్రిల్ నెలలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు





ఇల్లందు, ఫిబ్రవరి22 , ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. ఆదివారం ఇల్లందు మండలం రేపల్లెవాడ గ్రామ పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం జరిగింది. లబ్ధిదారుల ఇంట పండగ వాతావరణంరేపల్లెవాడకు చెందిన లబ్ధిదారులు జర్పల శారద, గంధం విజయలక్ష్మి తమ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల ఆహ్వానం మేరకు వారితో కలిసి రిబ్బన్ కట్ చేసి, గృహ ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుంటే ఆ కుటుంబాల్లో కనిపించే సంతోషమే మాకు ఆశీర్వచనం. ఏప్రిల్ నెలలో అర్హులైన మరిన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం.కోరం కనకయ్య, ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ మండల రాంమహేష్, స్థానిక సర్పంచ్ బానోత్ శారద, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు రవి, తాటి భిక్షం, ఉపసర్పంచ్ మోకాళ్ళ స్రవంతి, బింగి కృష్ణ, పూనెం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బోనకల్ ఎస్సీ గురుకుల లో సంఘటన పై ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ..అరా....

బోనకల్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థిని కళాశాల భవనం పై నుండి దూకి న సంఘటనను తెలుసుకొని... ఈరోజు ఆయన స్థానిక మండల ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి గురుకుల కళాశాల సందర్శించి తోటి విద్యార్థులను గాయపడిన విద్యార్థిని సంఘటన వివరాలను అడిగి తెలుసుకుని అనంతరం సంఘటనపై కళాశాల ప్రిన్సిపల్ పద్మావతిని సంఘటన వివరాలు మరియు విద్యార్థినికి అందుతున్న వైద్య గురించి అడిగి తెలుసుకుని... ఆ విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించవలసిందిగా.. విద్యార్థిని పూర్తిగా కోలుకొనే అంతవరకు కళాశాల ప్రిన్సిపాల్ మరియు టీచర్లు పూర్తి బాధ్యత వహించాలని కోరారు.. తన వెంట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి మరీ కరణం మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు గద్దల రవీంద్ర మాదిగ, మంద వినోద్ పాల్గొన్నారు.

# మేనకోడలి వేడుకలో ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు

- చిన్నారి ఉదయశ్రీకి ఆశీర్వచనం



ఇల్లందు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

కారేపల్లి మండలం చిన్నమడెంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద మడెంపల్లి గ్రామంలో ఆదివారం సందడి నెలకొంది. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తన మేనకోడలు సోది సింధుకోటేశ్వరరావుల కుమార్తె చి. ఉదయశ్రీ పుష్పలంకరణ వేడుకకు తన కుటుంబ సమేతంగా హాజరయ్యారు. పట్టువస్త్రాలను, సమర్పించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమ కుటుంబంలో జరుగుతున్న ఇటువంటి వేడుకలు ఆత్మీయతను పంచుతాయని, చిన్నారి ఉదయశ్రీ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరం సురేందర్ దంపతులు,బానోత్ రాంబాబు,మండలరాం మహేష్, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీయదలపల్లి అనసూర్య, మడుగు సాంబమూర్తి, పులిగండ్ల మాధవరావు, బోళ్ళ సూర్యం, జనగం కోటేశ్వరరావు, సర్ధార్, సర్పంచ్ పాయం స్వాతి, ఈసం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లో..."మట్టి మాఫియా" హల్చల్

- సీతారామ కాల్వ కట్టలపై రాత్రి వేళ మకాం
- సుజాతనగర్, కొత్తగూడెం వెంచర్లకు రవాణా
- ఒంటిగుడిసె మార్గంలో పెద్ద ఎత్తున క్వారీలు
- జెసిబిలు, టిప్పర్ ఓనర్లు కలిసి దర్జాగా దందా
- సీతారామ ప్రాజెక్ట్ ఇంజనీర్లపై ఆరోపణల వెల్లువ



జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:

తక్కువ పెట్టుబడి, ఎక్కువ రాబడి..కొద్ది రోజుల్లోనే లక్షలు సంపాదించడం... అక్రమ మార్గమే లక్ష్యంగా మాఫియా హల్ చల్ చేస్తోంది. ఇందుకు ప్రధానంగా ఫ్రీగా లభించే మట్టి వ్యాపారం పైనే దొంగలు కన్నేశారు. అందినంత తవ్వి తరలించేందుకు సీతారామ ప్రాజెక్టు కాల్వకు ఇరువైపులా పెద్ద ఎత్తున ఉన్న మట్టి గుట్టలపై గురి పెట్టారు. కొన్ని నెలలుగా పథక రచన చేసి మట్టిని తరలించేందుకు ముందుస్తు పథకాన్ని కూడా అమలు చేశారు. మట్టి మాఫియాలో జూలూరుపాడు, సరిహద్దు ఏనుకూరు మండలాలకు చెందిన జెసిబిలు, టిప్పర్ల ఓనర్లే ప్రధాన సూత్రధారులు. మట్టి మాఫియా మంత్రానికి అక్రమ వ్యాపారం విస్తరణకు ఆరితేరిన బ్రోకర్లు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. వీరంతా ఏకమై మసక చీకటి పడిందంటే చాలు తెల్లవారిందాకా సీతారామ ప్రధాన కాల్వ మట్టి గుట్టలపై మకాం వేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని అటవీ ప్రాంత సరిహద్దు గ్రామం నల్లబండబోడు, రామచంద్రాపురం, గుండెపుడి, వీరభద్రాపురం, వినోబానగర్ గ్రామాల పరిసర ప్రాంతం నుంచి కేసుపల్లి రోడ్డు వరకు సుమారు 7 కిలోమీటర్ల పొడవునా సీతారామ ప్రధాన కాల్వ విస్తరించి ఉంది. ప్రధాన కాలువకు రెండు వైపులా పెద్ద ఎత్తున బండరాళ్లతో పాటు గ్రావెల్ గుట్టలు ఉన్నాయి. సీతారామ కాల్వ ప్రధాన కాలువ పటిష్టత దృష్ట్యా కాల్వకు ఇరువైపులా ఉన్న మట్టి రాశులను తొలగించేందుకు ప్రైవేటు వ్యక్తులకు ఎటువంటి అవకాశం లేదు. ఇందుకు సీతారామ ప్రాజెక్టు ఇంజనీర్ల పర్యవేక్షణ కాల్వపై నిరంతరం కొనసాగుతూ ఉంటుంది. సీతారామ ప్రాజెక్ట్ కాల్వకు సంబంధించిన బండరాళ్లు, మట్టిని ఇంజనీర్ల అనుమతి లేకుండా కనీసం వాటిని తాకడానికి కూడా అనుమతులు ఉండవు. ఇంత కఠిన నిబంధనలను ఉన్నాగానీ కొద్ది రోజులుగా సీతారామ కాల్వ మట్టి టిప్పర్లకొద్దీ తరలిపోతోంది. ఈ ప్రాంతానికి చెందిన కొందరు జెసిబిలు, టిప్పర్ల ఓనర్లు ఏకమై మాఫియా ముఠాగా ఏర్పడ్డారు. జూలూరుపాడు నుంచి ఒంటిగుడిసె వెళ్లే మార్గంలో సీతారామ కాల్వకు ఇరువైపులా ఎత్తయిన మట్టి గుట్టలపై పెద్ద ఎత్తున క్వారీలు ఏర్పాటు చేశారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న బ్రోకర్ల ద్వారా జూలూరుపాడు, సుజాతనగర్ మండలాలతోపాటు కొత్తగూడెం పట్టణ ప్రాంతానికి టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నారు. చీకటి పడిందంటే చాలు జెసిబిలతో తోడి టిప్పర్లతో మట్టిని నింపుకొని తెల్లారిందాకా రవాణా చేస్తున్నారు. సుజాతనగర్, కొత్తగూడెం ప్రాంతాల్లో వెంచర్లకు మట్టి డిమాండ్ ఉండటంతో మాఫియాకు అక్రమ వ్యాపారం లాభసాటిగా మారింది. దూరాన్ని బట్టి టిప్పర్ మట్టి ధరను నిర్ణయిస్తున్నారు. గత కొద్ది రోజులుగా రాత్రివేళ మట్టి మాఫియా హల్ చల్ చేయటంతో సీతారామ కాల్వ కట్టపై పెద్ద పెద్ద క్వారీలు ఏర్పడ్డాయి. రాత్రి సమయంలో నాలుగైదు టిప్పర్లతో నిరంతరం మట్టిని రవాణా చేస్తుండటంతో అక్రమార్కుల వ్యాపారం రోజుకు లక్షల్లో దాటిపోతుంది. చీకట్లో టిప్పర్లతో రవాణా చేస్తూ మట్టి దందా దర్జాగా సాగుతున్నా సీతారామ పర్యవేక్షక ఇంజనీర్లు కనీస చర్యలు చేపట్టకపోవడం పట్ల పలు విమర్శలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా కొంత మంది అధికారులకు మామూళ్లు ఇస్తున్నామంటూ మాఫియా బహిరంగంగా మాట్లాడుతుండటం చర్చనీయాంశంగా మారుతోంది. ఇప్పటికైనా సంబంధత జిల్లా స్థాయి అధికారులు దృష్టిసారించి సీతారామ ప్రధాన కాల్వ మట్టి మాఫియాను నియంత్రించేందుకు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# బొగ్గుల మరణంలో వీడిన మిస్టరీ

## శ్రీనివాస్ ది సుపారీ హత్యగా తేల్చిన పోలీసులు

**కూసుమంచి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :**

రచయిత, యూటూబర్ బొగ్గుల శ్రీనివాస్ కారు ప్రమాద ఘటనలో మిస్టరీ వీడింది. పోలీసులు శ్రీనివాస్ ది సుపారీ హత్యగా తేల్చారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఖమ్మంరూరల్ ఏసీపీ కార్యాలయంలో ఆదివారం ఏసీపీ తిరుపతిరెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. కేసు వివరాలు.. బొగ్గుల శ్రీనివాస్ అనుమానాస్పద మృతి ఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. దర్యాప్తులో భాగంగా మృతుడుగొల్ల అలియాస్ బొగ్గుల శ్రీనివాస్ యూట్యూబ్, ఇన్ స్టాగ్రాం లలో వీడియోలు చేస్తూ, హైదరాబాద్ లోఉంటున్నాడు. బొగ్గుల శ్రీనివాస్, కేసులో ప్రధాన నిందితుడు (ఏ1).మేకల వేణుమాధవ్ రెడ్డి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వెళ్ళిన క్రమములో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు బొగ్గుల బీబీక్యూ పేరుతో జీఎస్టీ లైసెన్స్ కలదు. మేకల వేణుమాధవ్ రెడ్డి సొంతంగా "మేకా ప్రాజెక్ట్స్" అనే కంపనీ పెట్టి సబ్ కాంట్రాక్టర్ గా పనిచేయుచున్నాడు. మృతుడు శ్రీనివాసు కు చెందిన బొగ్గుల బీబీక్యూ పేరు మీద ఫేక్ ఇన్ వాయిస్ అండ్ సేల్స్ ఫైల్ చేసి మంచి లాభాలు సంపాదించ వచ్చని మేకల వేణుమాధవ్ రెడ్డి చెప్పగా, శ్రీనివాస్ సరేనని తన జీఎస్టీ లైసెన్స్ ఉపయోగించుకున్నందుకు 50శాతం ప్రాఫిట్ ఇవ్వాలని చెబుతాడు. ఈవిధంగా, వారు 202225 వరకు జీఎస్టీ



ఫైలింగ్స్ తో దాదాపు రూ. 90 లక్షలు సమపాదించినారు. అందులో శ్రీనివాస్ వాటా రూ. 45 లక్షలు కాగా, మేకల వేణుమాధవ్ రెడ్డిరూ. 15 లక్షల రూపాయలు శ్రీనివాసుకు యిచ్చినాడు. మిగతా 30 లక్షలు తనకు ఆర్థిక ఇబ్బందులు కావడము వలన తరువాత ఇస్తానని శ్రీనివాసుకు చెప్పినాడు. ఇదే క్రమములో జీఎస్టీ ప్రాడ్ కు సంబంధించి మేకల వేణుమాధవ్ రెడ్డి, మృతుడు శ్రీనివాస్ కు జీఎస్టీ డిపార్ట్మెంట్ నుండి నోటిస్ లు వచ్చినాయి. శ్రీనివాస్ లైసెన్సు ను సదరు డిపార్ట్మెంట్ వారు క్లోజ్ చేసినారు. దీంతో శ్రీనివాస్ తనకు చెల్లించాల్సిన ప్రాఫిట్ రూ.30 లక్షలు క్లోస్ అయిన జీఎస్టీ లైసెన్సు ను ఆక్టివ్ చేయాలని చెప్పినాడు. అట్టి లైసెన్సు యాక్టివేట్ చేయాలంటే దాదాపు కోటి రూపాయలకు పైనే జరిమానా కట్టవలసి ఉంటుంది. ఇట్టి విషయంలో వారి మధ్య వివాదాలు తలెత్తినాయి. ఆర్థిక ఒత్తిడి, లైసెన్సు యాక్టి వేషన్ కు కోటి రూపాయలు, మృతుడి ఒత్తిడి తదితర కారణాల వల్ల ఏ1. మేకల వేణుమాధవ్ రెడ్డి, ఏ2 పోకల కోటేశ్వరరావు (అశ్వారావుపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), ఏ3 షేక్ అబ్దుల్ హాఫీజ్, ఏ4 ఎమ్.డి. అజ్మత్ అలీ ఖాన్‌లతో కలిసి మృతుడిని హత్య చేయాలని కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలింది. దీనికి గాను ఏ3 షేక్ అబ్దుల్ హాఫీజ్, ఏ4 ఎమ్.డి. అజ్మత్ అలీ ఖాన్ లు 5 లక్షల సూఫారీ యిచ్చినారు. తేదీ 13.02.2026 రాత్రి మృతుడికి పెండింగ్‌లో ఉన్న డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికి విజయవాడకు వెళ్దామని చెప్పి వాహనంలో తీసుకువెళ్లినట్లు తెలిసింది. 14.02.2026 తెల్లవారుజామున నకిరేకల్ నుండి జనగాం వైపు వెళ్ళే దారిలో జనసంచారం లేని ప్రదేశంలో కారులో నిందితులు కత్తులు, ఐరన్ రాడ్లతో మృతుని తలపై దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. హత్య అనంతరం ఇట్టి ఘటనను రోడ్డు ప్రమాదంగా చూపించేందుకు మృతదేహంతో పాటు వాహనాన్ని పాలేరు రిజర్వాయర్‌లో పడవేసినట్లు సమాచారం. సాంకేతిక ఆధారాలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిసింది. హత్యలో ఉపయోగించిన ఆయుధాలు, ఇతర భౌతిక సాక్ష్యాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు అధికారి కూసుమంచి సీఐ. సంజీవ్ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసు నమోదైన వెంటేనే చాకచక్యంగా వ్యవహరించి కూసుమంచి సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో కూసుమంచి ఎస్సై జే నాగరాజు, నేలకొండపల్లి ఎస్సై పీ సంతోష్, తిరుమలాయపాలెం ఎస్సై టీ.జగదీష్, ప్రొహిబిషన్ ఎస్సై దివ్య లను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి కేసు త్వరితగతిన నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ఆదే విధంగా ఈ కేసులో సహకారం అందించిన నేలకొండపల్లి, తిరుమలయపాలెం, కూసుమంచి ఎస్సైలకు, సాంకేతిక సహకారం అందించిన శ్రీకాంత్, సతీశ్, వినయ్, ఉదయ్, సిబ్బంది పూర్ణ చందర్ రావు, శ్రీశైలం, శ్రీలత, సయ్యద్, శోబన్, సీతారాములు, హోమ్ గార్డ్ రాంబాబులను ఈ సందర్భంగా ఏసీపీ అభినందించారు.

## కరాటే పోటీలలో చిన్నారుల ప్రతిభ



**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

:మండల పరిధిలోని నాగపల్లి గ్రామానికి చెందిన ఖమ్మం అసిస్టెంట్ లైన్మెన్ కుమార్తె సాత్విక, కుమారుడు సుశాంత్ ఖమ్మం షాదీ ఖానాలో జరిగిన కరాటే పోటీలలో ప్రతిభ చూపి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా నాగుపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కందిమల్ల లక్ష్మీనారాయణ, సర్వేశ్వరరావు, దేశి రెడ్డి శ్రీనివాసరెడ్డి, శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య మండలానికి రాక

**కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర అగ్రికల్చ ర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహ రెడ్డి ఆదివా రం తెలిపారు. జోగ్గూడెం లో 10 గంటలకు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం,కామేపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం 10.30 గంటలకు, రామకృష్ణాపురం లో సేవాలాల్ జయంతి ఉత్సవాలు,భోగ్ బండారో కార్యక్రమం 11 గంటలకు పాల్గొంటారని తెలిపారు.అదే విధంగా టేకుల తండా లో మధ్యాహ్నం 12 గంటలకు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమం,పాత లింగాల లో 12.30 గంటలకు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రయంలో పాల్గొంటారని తెలిపారు.

## అటల్ జీ కు అక్షర నీరాజనం విజయవంతం చేయండి.

**కూసుమంచి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :**



ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్ నందు మార్చి 1వ తేదీన భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా అటల్ జీ కు అక్షర నీరాజనం కార్యక్రమం ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మండడపు ప్రభాకర్ రెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరవుతున్నారని బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా వారితోపాటు విశిష్ట అతిథిలుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారు. అదేవిధంగా అతిథులుగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, మాజీ రాజ్య సభ సభ్యులు గరికపాటి రామ్మోహన రావు, బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవ రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వారితోపాటు అతిథిలుగా ప్రముఖ కవి, రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆంధ్ర భారత సామాజిక సాంస్కృతిక కళావిభాగం కన్వీనర్ అప్పల ప్రసాద్ తదితరులు హాజరు కానున్నట్లు ఆయన ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం అటల్ బిహారి వాజ్ పాయ్ శతజయంతి ఉత్సవాలలో ఖిఅటల్ జీవి అక్షర నిర్మాణం కవితా సంకలనంఖి పుస్తక ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. బీజేపీ శ్రేణులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# అశ్వారావుపేట వార్త

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం



**అశ్వారావుపేట అర్బన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

అశ్వారావుపేట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఇతర కౌన్సిలర్లను ఆదివారం ఘనంగా సన్మానించారు. సంఘ మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ క్రమంలో మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ తో పాటు మున్నూరు కాపు సంఘానికి చెందిన ప్రజాప్రతినిధులు దండాబత్తుల ఆదిలక్ష్మి , కట్టా సింధుజ, కొట్టే నాగసునీత, అట్టం రమ్య, చిన్నంశెట్టి శ్రీను, తిరుమలశెట్టి వెంకన్నబాబు లను ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం ప్రజా సేవలో ముందుండాలని కోరారు. కాపుసంఘం ఆధ్వర్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులను సత్కరించడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్వారి గూడెంలో వైద్య శిబిరం



**దమ్మపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

మండలం పరిధిలోని పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సత్తుపల్లి ప్రముఖ వైద్యశాలలు శ్రీనిధి హాస్పిటల్ లైఫ్ కేర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం చాలా అవసరముందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇటువంటి ఉచిత హెల్త్ క్యాంపులు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ముఖ్యంగా ముందస్తు వైద్య పరీక్షల ద్వారా వ్యాధులను తొందరగా గుర్తించి చికిత్స పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న శ్రీనిధి, లైఫ్ కేర్ ఆస్పత్రుల యాజమాన్యాన్ని వైద్యులను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు కూరం అర్జున్ రావు, బొల్లికొండ నాగేశ్వరరావు, వంకా జానకీరాముడు, మోకాళ్ల గురుమూర్తి, అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయికిషోర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామపెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య శిబిరం విజయవంతం

**కారేపల్లి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించే క్రమంలో ఈ శిబిరం ఏర్పాటు చేశామని దీర్ఘకాలంగా సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వ్యక్తులకు ఫిజియోథెరపీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మిషన్ వర్క్ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకుడు న్యూరో రిహబ్ ఎడ్యుకేటర్ బాదావత్ రవి అన్నారు.సింగరేణి మండల



కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మండలానికి చెందిన ప్రముఖ వైద్యుడు బాదావత్ రవి(న్యూరో రిహబ్ ఎడ్యుకేటర్)ఆధ్వర్యంలో మిషన్ వాక్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆదివారం+ ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గిరిజన నేత అజ్మీర వీరన్న పర్యవేక్షణలో నిర్వాహకులు బాధావత రవి



కారేపల్లి, భాగ్యనగర్ తండా సర్పంచ్లు మేదరి వీర ప్రతాప్(టోనీ), బానోత్ హీరాలాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా న్యూరో రిహాబ్ ఎడ్యుకేటర్ బాదావత్ రవి మాట్లాడుతూ ఈ శిబిరానికి 350 మందికి పైగా రోగులు వైద్య చికిత్స చేయించుకుని వైద్యుల వద్ద నుండి సలహాలు తీసుకున్నారు. పక్షవాతం వచ్చి అవయవాలు పనిచేయని వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించే క్రమంలో ఫిజియోథెరపీ ఉపయోగపడుతుందన్నారు. నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మండలానికి చెందిన వ్యక్తిని కాబట్టి బాధిత కుటుంబాలకు అందుబాటులో ఆ మిషన్ వాక్ స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందన్నారు. వైద్య సేవలు పూర్తయిన తర్వాత ముందుగా రోగి తన ఇబ్బందులు తొలగిపోయాయని తెలిపినప్పుడే మాకు సంతృప్తి గా ఉంటుందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా త్వరలో జిల్లా కేంద్రమైన ఖమ్మంలో రిహాబులేషన్ సెంటర్ ఏర్పాట అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛంద సేవా సంస్థల వారు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రజలకు



ఉపయోగపడే ఎటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో నాయకులు అడ్డగోడ ఐలయ్య, అజ్మీర వీరన్న, యాకుబ్ అలీ, తాజుద్దీన్, వైద్యులు కళ్యాణ్ శ్రీనివాస్, ఆదేశ్, వాలా, బాసిత్, సుమిత్, అకృత్ కుమార్, సామ్యూల్ రాజు, నతీష్, అను, సుమన్, మురళి, శివకుమార్, షాలోని, హాసరా, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బురద రాఘవపురంలో వైభవంగా విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం.

**.ఏన్కూరు,ఫిబ్రవరి 22, ప్రభాత వార్త**

:మండల పరిధిలోని బురద రాఘవాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో స్వస్తిశ్రీ చాంద్రమానేనా శ్రీ విశ్వా వసు నామ సం వత్సరం పాల్గొణ మాస శుద్ధ పాడ్యమి ఆదివారం ఉదయం 9: గంటల 45ని మిషాలకు అశ్విని నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశ శుభ ముహూర్తమున శ్రీశ్రీశ్రీ కోదండ



రామాలయంలో సీతారామ చంద్ర స్వామి..లక్ష్మణ స్వామి..విగ్ర హ ప్రతిష్ట ఆదివారం వైభవంగా జరిగింది.అభయ ఆంజనేయస్వామి విగ్రహ కీర్తి ధ్వజ..శిఖర ప్రతిష్ట..ద్వారపాలక..ఔష్ట ధ్వజ..గణపతి విగ్రహల ప్రతిష్టలు బ్రహ్మశ్రీ ద్రోణా హనుమద్రమ శాస్త్రి బ్రహ్మత్వంలో కోదాడ మిత్ర బృందం గ్రామ పురోహితులు శ్రీవెలమంచి మురళి వేద పండితులు..గ్రామస్తులు..ఆలయ క మిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టలు మహోత్స వం వైభవంగా నిర్వహించారు.ఈ నెల 18 వ తేదీ బుధవారం



నుండి తోరణ పాక..మూలమంత్ర జప అనుష్టానము లు..యాగశాల ప్రవేశం..పుట్ట మట్టి తీసుకొనిరావడం..అంకురార్పణం..అఖం డ దీ వ ం . . క్షే త్ర పా ల క్ . . న వ గ్ర వా సర్వతోభద్ర..మండల ఆరాధనలు..మూలమం త్ర అనుష్టాన..హోమములు.. సుదర్శన.. మన్యుహోమం..గ్రామ ప్రజలందరి చే త ప్రతిష్ట మూర్తులకు..ధ్వజ స్తంభములకు.. చండీహో మం.. రామాంజనేయ మూలమంత్ర వాస్తు..క్షే క్షత్రపాలక.. యోగిని దేవతల హోమము లు..ప్రతిష్ట విగ్ర హములు. .గ్రామోత్స వం. నరసింహ హోమములు..గ్రామ ప్రభూత బలిహర ణ..ప్రతిష్టల పూజలు జరిపారు. ఆదివారం వేద పండితులు మంత్రోచ్ఛరణ.. మంగళ వాయిద్యాలు..భక్తుల రామనామ సంకీర్తనల నడుమ ఘనంగా స్వా మివార్ల విగ్రహాలను ప్రతిష్టించారు.తెల్లవారుజాము నుంచే గోపూజ..పుణ్య: హవచనం..లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు.ఉదయం 8:00గంటలకు గణపతి పూజ..ఉదయం 9:00గంటలకు బీజన్యాస..గర్తవ్యాస..రత్నన్యాస ధతున్యాస..మహా సంకల్పం..ఉదయం 9:00 గంటల 40 నిమిషాలకు సర్వ దే వత యంత్ర.. మరియు విగ్రహ ప్రతిష్టలు..ఉదయం11:00 గంటలకు కుం భ న్యాసం..ఆలయ బలిహరణ. .దేను దర్శనం..స్వామివార్ల అలంకరణ..ది వ్య దర్శనం..మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు శాంతి కళ్యాణం..పూ ర్ణా



హుతి..వేద ఆశీర్వచనం..తదితర పూజలు నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.మహిళలు కోలాట ప్ర దర్శన ఆకట్టుకుంది.గ్రామంలోని అన్ని వర్గాల బంధువులు..ఆడపడుచులు ఈ ప్రతిష్ట మహోత్స వానికి హాజరయ్యారు.దీంతో గ్రామం మొత్తం భక్తిశ్రద్ధల తో పులకరించిపోయింది.ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం నిర్మాణ కమిటీ,శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యు లు,గ్రామ ప్రజలు,మహిళలు,వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.









## రజకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

**కొణిజర్ల ఫిబ్రవరి 22ప్రభాత వార్త:**

నాగర్ కర్నూల్ జిల్లా గ్రామంలో గత మూడు రోజుల క్రితం మల్లికార్జున స్వామి బ్రహ్మోత్స వాల సందర్భంగా, రజక కుటుంబం ,స్వామివారి దర్శనం కోసం టికెట్టు లేకుండా గుడిలోకి ప్రవేశించారనే కారణంతో,గ్రామసర్పంచి అగ్రకుల పెత్తందారులు,రజకులను దుర్భాషలాడు తూ, విచక్షణారహితంగా వారిపై దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు, అభం శుభం తెలియని రెండు నెలల పసిపాప అనే కనికరం కూడా లేకుండా నిర్దాక్షిణ్యంగా, కిరాతకంగా తన్ని, పాపని చంప డం అగ్రకులదురహంకార పెత్తందారులు ప్రజా ప్రతినిధి అనే వ్యామో హంలో అత్యంత వెనుకబడిన బిడ్డలపైన దాడులు చేస్తూ, పసిబిడ్డల ప్రాణాలు తీయడం కులపిచ్చి దురహంకారమేనని విమర్శించి, ఇట్టి దాడి చేసిన వారిపై హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు డిమాండ్ చేసినారు. కులహంకారుల దాడికి గురైన బాధితులకు భద్రత కల్పించి,నష్టపరిహారంతో పాటు వారికి వైద్యానికి అయ్యే ఖర్చు నిందితులు భరించాలని, ప్రజా పాలన అని చెప్పే ముఖ్యమంత్రి సొంత ఇలాకాలో అత్యంత వెనుకబడిన రజక బిడ్డలపై అరాచకంగా దాడులు చేస్తూ, పసిబిడ్డల ప్రాణాలు తీస్తున్న పాలకులకు కనబడటం లేదాని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు.

## హక్కుల సాధనకు వడ్డెరలు ఐక్యంగా ఉద్యమించాలి

**కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

హక్కుల సాధన కోసం వడ్డెరలు ఐక్యంగా ఉద్యమించాలని వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల రమేష్, జాతీ య ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరా వు,ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణ పిలుపునిచ్చారు.రాజ్యా ధికార సాధనే లక్ష్యంగా సైనికుల్లా పోరా డాలని కోరారు.అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో ఉమ్మ డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణ అధ్యక్షతన ఆదివారం జరిగిం ది.ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాస్ రావు,రాష్ట్ర అధ్యక్షులు మంజుల రమేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జీవీ నారాయణ,జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి రేణుక,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజి నరసింహ,రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు సాతల గోపా ల్,రాష్ట్ర కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి విడిగొట్టి నగేష్,గ్రేటర్ హైదరాబాద్ అధ్య క్షులు రేపన్,గిరిబాబు,యాదాద్రి జిల్లా అ ధ్యక్షులు గుర్రం కుమారస్వామి ప్రసంగించారు.రాష్ట్ర అధ్యక్ష లు మంజుల రమేష్ మాట్లాడుతూ ఉమ్మ డి ఖమ్మం జిల్లా నుండి వడ్డెర ప్రజల చైతన్య యాత్రను మొదలు పెడతాన ని,ఖమ్మం జిల్లాలో కమ్యూనిటీ హాల్ వడ్డె ర ప్రజల కొరకు నిర్మిస్తామని స్పష్టం చేశా రు.రాష్ట్రంలో ఉన్న వడ్డెర్లందరూ ఒకే తా టిపై నిల బడి పెద్ద ఎత్తున ఉద్యమించి హక్కులను సాధించుకోవా లని పిలుపుని చ్చారు.అడుక్కోవడం కాదు లాక్కోవడం జరగాలని అందుకు రాష్ట్రంలోని వడ్డెర ప్రజానీకం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏకం కావాలని కోరారు.ఈ చైతన్య యాత్ర ద్వారా రాష్ట్రం లోని 33 జిల్లాల నుండి రాష్ట్ర స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ చైత న్యం చేసు కుంటూ వడ్డెరలను రానున్న రోజుల్లో 50వేల వడ్డెర ప్రజానీకం ను సమీకరించి రాష్ట్ర ముఖ్య మంత్రి తో ప్రత్యేక సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆ సభలో వడ్డెర ప్రజానీకానికి కావలసిన కొన్ని జీవోలు గతంలో పోయిన జీవోలను తీసుకువచ్చి వడ్డెర్లకు మంచి భవిష్యత్తు చూపుతా నని హామీ ఇచ్చారు.జాతీయ ప్ర ధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ సం ఘం ను సుమారు 30 సంవత్సరాల నుం డి ముందుకు తీసుకు పోతూ రాష్ట్రంలోని వడ్డెర ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నా మన్నారు. ఇకపై రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వ ర్యంలో అనేక ఉద్యమాలు చేయడం జరు గుతుందన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు రాయల వీరన్న, ఉపాధ్యక్షులు చల్లా వీరన్న, యూత్ అధ్యక్షులు బండి ఎల్లయ్య, ప్రధా న కార్యదర్శి దేవేండ్ల నాగేశ్వరరావు,బ త్తుల శ్రీనివాసరావు, బత్తుల రాంబా బు, దేవుళ్ళ సతీష్, బత్తుల మల్లయ్య, దేవేండ్ల కొండ,చింతకాని మండల అధ్యక్షులు తాతారావు, విఎం బంజర అద్యక్షులు గుంజ మారేష్, ఏన్కూర్ మం డల అధ్యక్షులు దేవేండ్ల ఎల్లయ్య,కొని జర్ల మండల అధ్యక్షులు రాయల రామ కృష్ణ,శివరాత్రి మల్లయ్య, చల్ల వెంకన్న, బండి నాగేశ్వరరావు,దేరంగుల తిరప య్య,రాఘవయ్య పాల్గొన్నా రు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక

## - 39 ఏళ్లకు ఏకమైన పూర్వ విద్యార్థులు



కల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :
కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 39 ఏళ్ల క్రితం చదివిన నాటి ఇంటర్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో అపూర్వ కలయికగా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళాశాలలో 198789 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన నాటి బాల్యమిత్రులు కొమ్మూరి శ్రీనివాసరావు, వి కంట్లపల్లి శ్రీనివాసరావు, కె బలరాం, జిల్లా శ్రీనివాసరావులు తమ సహచర మిత్రుల చరవాణి నెంబర్ల ను సేకరించి వారందరిని తాము చదువుకున్న కళాశాలలో ఒకే వేదికపై ఆశీనులయ్యేలా కృషి చేశారు. అలాగే ప్రస్తుతం చదివే విద్యార్థులకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా మొదటి, రెండవ, మూడవ ప్రైజ్ మని ఇవ్వడం జరుగుతుంది అని ఈ కార్యక్రమం లో తెలియ చేశారు.

# లక్కినేని సతీష్‌ను సత్కరించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి



కల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :
కల్లూరు మున్సిపాలిటీ నుండి కాంగ్రెస్ పార్టీ తరపున 8వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన లక్కినేని సతీష్ ను ఆదివారం మంత్రి పొంగులేటి నివాసం నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగిపోవాలని చెప్పారు. అంతేకాకుండా వార్డుకు సంబంధించిన ఏ సమస్యలైనా వారి దృష్టికి తీసుకుని వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ , భరోసా కూడా ఇచ్చారు.

# మంత్రి నివాసంలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం



కల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :
కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారవత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్స్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లు ఖమ్మం పట్టణం మంత్రి పొంగులేటి నివాసం లో సన్మానం చేసి, అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పొంగులేటి, మట్టా కల్లూరు కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పొంగులేటి నివాసం లో తేనేటి విందులో పాల్గొన్నారు. మంత్రిని కలిసినిన వారిలో ఏడుకొండలు, నరసింహారావు, 11వ వార్ కౌన్సిలర్ కిష్టం శెట్టి, లక్ష్మి ృ, సాయిని రవి, పెద్ద బోయిన నరసింహారావు,9వో వార్డ్ కౌన్సిలర్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?

## - కామారెడ్డిలో ఎమ్మెల్యేపై కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి



ఖమ్మం, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త:
కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే అది కబ్జాకోరులకు, మాఫియా ముఠాలకు రెడ్ కార్పెట్ వేసినట్లేనని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ గూండాలు సృష్టించిన బీభత్సాన్ని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భూదాహాన్ని ఆయన ఆధారాలతో సహా ఎండగట్టారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక.. అడుగడుగునా ఆయనను అడ్డుకోవాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పతనం ప్రారంభమైనట్లే" అని హెచ్చరించారు.కామారెడ్డిలోని 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములు, సరస్వతీ శిశుమందిర్, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ఆస్తులపై కాంగ్రెస్ రాబందుల కన్ను పడిందని వారు ఆరోపించారు. "ఆ భూముల్లో అక్రమాలు జరుగుతున్నాయని బురదజల్లిన కాంగ్రెస్ నేతలకు మా బీజేపీ ఎమ్మెల్యే సింహంలా సవాల్ విసిరారు. ఖిఅవినీతి నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తా.. దమ్ముంటే శిశుమందిర్ వద్దకు డాక్యుమెంట్లతో చర్చకు రండిఖి అని రమణారెడ్డి పిలుపునిస్తే.. కాంగ్రెస్ నేతలకు వణుకు పుట్టింది. చర్చకు రాకుండా, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి అనే కాంగ్రెస్ గుండాను పంపి.. నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కారుతో వేగంగా గుద్ది చంపే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన మా బీజేపీ కార్యకర్తలు ఆ కారును అడ్డుకుని, ఎమ్మెల్యే ప్రాణాలు కాపాడి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టారు. ఇది ప్రజాస్వామ్యమా? లేక గూండా రాజ్యమా?" అని కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు వక్కలంక సుబ్రమణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు అల్లిక అంజయ్య, రవి రాథోడ్, రవి గౌడ్, భద్రం, శాసనాల సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన పగడాల లచ్చిరెడ్డి..

తల్లాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని తల్లాడ మండలం రంగం బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగడాల లచ్చిరెడ్డి ఆదివారం ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి వినతి పత్రాన్ని అందించారు. మండలంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి పొంగులేటి ఆ సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు లచ్చిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.






# సీఎం కప్‌లో బ్రౌన్ మెడల్స్ సాధించిన గిరిజన ఆణిముత్యం రామ్ చరణ్ నాయక్...



తల్లాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :
తల్లాడ మండలం రంగం బంజర్ గ్రామానికి చెందిన. ధర్మసోత్ దశరథ్ నాయక్ శిల్పా బాయిల కుమారుడు ధర్మసోత్ రామ్ చరణ్ నాయక్ ఆదివారం సీఎం కప్ హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జో దో గేమ్ లో ఖమ్మం జిల్లా తరపున బ్రౌన్ మెడల్ తో జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చాడు. చరణ్ నాయక్ మెడల్ సాధించడం పట్ల మండల ప్రజలు, రంగం బంజర గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. రామ్ చరణ్ నాయక్ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆదిత్య కాలేజీ ఆదిలాబాద్ లో 4 నుంచి 10 వ తరగతి వరకు స్పోర్ట్స్ స్కూల్ లో ఆదిలాబాద్ చదివాడు.

# మానవత్వం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్

ఖమ్మం ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



ఖమ్మం త్రీ టౌన్ పరిధిలో ఆదివారం ఓ వృద్ధుడు మృతి చెందిన విషయాన్ని స్థానికులు ఫోన్ ద్వారా బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాలు కు సమాచారం అందజేశారు.సమాచారం తెలుసుకున్న చారిటబుల్ ట్రస్ట్ బృందం ఘటన స్థలానికి వెళ్లి స్థానికులతో మాట్లాడగా,మృతుడికి కుటింబికులు ఎవ్వరు లేరని చెప్పారు.దింతో బాలు చారిటబుల్ ట్రస్ట్ మానవత్వం తో ఆలోచించి తమ సొంత ఖర్చులతో ప్రకాష్ నగర్ మున్నేరు వైకుంఠ దామంలో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవలకు ప్రజలు అభినందనలు తెలియజేశారు.అనాధ శవాలకు అంత్య క్రియలు మాత్రమే కాకుండా,వృద్ధులకు,వికలాంగులకు నిరుపేదలకు పండ్లు,భోజన వితరణ వంటి సామాజిక సేవలు సాగించడం పట్ల ఖమ్మం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అంత్యక్రియలు నిర్వహించిన వారిలో ట్రస్ట్ సభ్యులుసి హెచ్.ప్రవళిక,పి.వేణు,కె.సైదులు,గురవయ్య,గట్టికొండ చుక్కయ్య,కె.కాశయ్య,కె.సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# నాగులమ్మ జాతరకు రండి మంత్రికి ఆహ్వానం

మంగపేట ఫిబ్రవరి22, ప్రభాతవార్త:
మండలంలోని రాజుపేటలక్ష్మీ ృ నర్సాపూర్ గ్రామంలో మార్చి 3 నుండి 7 వరకు జరిగే శ్రీ నాగులమ్మ మహాజాతరకు రావాలని మంత్రి సీతక్కకు ఆలయ ట్రస్టీ బాడిశ రామకృష్ణ, ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, ఆహ్వాన పత్రాన్ని అందించారు అదే విధంగా ప్రభుత్వ సహకారం కావాలని మంత్రి ని కోరారు మంత్రి సీతక్క కూడా సానుకలంగా స్పందించరని తెలిపారు. ఆదివారం ములుగు క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్కను కలిసిన ఆలయ ట్రస్టీ బాడిశ రామకృష్ణ, ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, పూజారి బాడిశ నాగ నవీన్ లు నాగదేవత జాతరకు రావాలంటూ ఆహ్వాన పత్రికను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రిక, ప్రసాదం అందజేశారు.

# బట్టీలకే పరిమితమైన బాల్యం..పట్టించుకోని సంబంధిత అధికారులు

**కూసుమంచి కేంద్రంగా.. ఇష్టారాజ్యంగా బట్టీల నిర్వహ ణ**

**కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించని వైనం**

**పత్తాలేని శిశుసంక్షేమ శాఖ అధికారులు**

**వ్యాపారులకు స్థానిక నాయకుల అండదండ..?**

**పలు రోగాలబారిన పడుతున్న చిన్నారులు**

**ఒరిస్సా, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర నుంచి కూలీల రాక**

**లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి**

**బట్టీలలో పనిచేసే వారి పిల్లలను స్థానిక పాఠశాలలో చేర్పించాలనే నిబంధన తుంగలో తొక్కుతున్న అధికారులు**

**కూసుమంచి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :**

గ్రామీణ ప్రాంతాల్లోని ఇటుకల తయారీ



వ్యాపారులు నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కూసుమంచి మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుకల తయారీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. వ్యవసాయ భూమిలో వ్యాపారం చేసుకోవడానికి (నాలా) రెవెన్యూ, మట్టి రవాణాకు



గనులు, కూలీల గుర్తింపునకు కార్మికశాఖ అనుమతులు తప్పనిసరి. కానీ అవేమీ తమకు అవసరం లేదన్నట్లుగా లాభార్జనే ధ్యేయంగా వ్యాపారులు తమ పనితాము కానిచ్చేస్తున్నారు. ఇటుక బట్టీల వద్ద బాల బాలికలు సైతం పనులు చేస్తున్నప్పటికీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్తును వినియోగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.నిబంధనల పట్టింపే లేదు.. : కూసుమంచి మండలవ్యాప్తంగా 7నుంచి 10 వరకు ఇటుకల తయారీ వ్యాపారస్తులు బట్టీలను నిర్వహిస్తున్నారు. ఈ వ్యాపారానికి వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవాల్సి ఉంది. ఇటుకల తయారీకి గనులశాఖ, కార్మికులకు గుర్తింపు కార్డులతో పాటు బీమా సౌకర్యం కల్పించాల్సి ఉంటుంది. కానీ ఒక్కచోట కూడా నిబంధనలు పాటించడం లేదు. సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు మామూలుగా వదిలేయడం చర్చనీయాంశంగా మారింది. బట్టీలలో బందీలుగా బాలబాలికలు : కూసుమంచి మండలంలోని తురకగూడెం రహదారిపక్కన, కూసుమంచి నడిబొడ్డున, జుజ్జులరావుపేట గ్రామంలో పదుల సంఖ్యలో ఒరిస్సా, మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాలకు చెందిన కూలీలు బతుకుదెరువు కోసం బట్టీలలో పనిచేసేందుకు పిల్లాపాపలతో సుమారు నలభై కుటుంబాల కూలీలు వచ్చారు. వారికి అన్నిరకాల సౌకర్యాలు బట్టీల నిర్వాహకులు కల్పించాలి. కానీ వారికి ఉండే చిన్నపిల్లల విషయంలో మాత్రం బట్టీ నిర్వాహకులు కానీ,



సంబంధిత శిశుసంరక్షణకు సంబంధించిన అధికారులు కానీ కనీసం పట్టించుకోకపోవడంతో పిల్లల బాల్యం మొత్తం బట్టీలలో బందీగా మారి అనేక అనారోగ్యాలతో ప్రాణాపాయ స్థితికి చేరుతుంది. నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న వ్యాపారులు..బట్టీలు నిర్వహిస్తూ వ్యాపారం చేసే వ్యాపారస్తులు స్థానికంగా ఉండే అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల సహకారంతో ఏలాంటి అనుమతులు లేకుండా..ఒకవేళ అధికారులు చుక్కతెగి పడినట్లుగా తనిఖీలకు వస్తే వెంటనే స్థానిక నాయకులతో వారికి ఫోన్ చేపించడం, లేకుంటే కాసులకు కక్కుర్తి పడే వారికైతే అమ్యామ్యాలు ముట్టచెప్పి తమపని తాము కాసిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.




## ఉచిత కంటి వైద్య శిభిరం విజయవంతం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

భక్త రామదాసు సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో లయన్స్ కంటి ఆసుపత్రి వైరా వారి సహకారంతో ఆదివారం భైరవునిపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 300 మందికి ఉచితంగా నేత్ర వైద్యులు డాక్టర్ శ్యామ్, డాక్టర్ మురళి కృష్ణ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, భైరవునిపల్లి గ్రామ సర్పంచ్ గుండపునేని లక్ష్మణరావు, భక్త రామదాసు సొసైటీ చైర్మన్ పచ్చ తిరుపతయ్య, కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండ రవీంద్రబాబు, సభ్యులు గేల్లా జగన్ మోహన్ రావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, కనపర్తి కోటేశ్వరరావు, ఏటుకూరి వెంకటరామారావు, పొన్నగాని శ్రీనివాసరావు, నల్లాని మల్లికార్జున్, పాలడుగు పూర్ణచంద్రప్రసాద్, ఎలమద్ది లెనిన్, భవనాసి దుర్గారావు, షేక్. ఖాసింసాహెబ్, రేలా నరసింహారెడ్డి, కొత్త వేణు, దేవరశెట్టి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలి

**తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు**

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమకారులకు జార్ఖండ్ తరహా లో పెన్షన్ రూ.25 వేలు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తకొత్తూరు గ్రామం నందు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన వారిని గుర్తించాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న వారికి తామర పత్రంను అందించాలని చెప్పారు. ఉద్యమకారులకు ఒక్కొక్కరికి 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణం, ఉచిత రైలు, బస్సు, ఆరోగ్య భీమా, హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇస్తానన్న హామీలను అమలు చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని ఆయన



హెచ్చరించారు. ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంకు ఉద్యమకారులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ జేఏసీ నాయకులు కాకామాను మల్లిఖార్జునరావు, వడ్డె జగన్, మేకల వెంకటేశ్వర్లు, మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, జీ.ఆంజనేయులు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మానుకొండ శ్రీనివాసరావు, బోయిన రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## కనకబండి సీతమ్మ మృతి సిపిఐకి తీరని లోటు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ (80) శనివారం అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. మృతురాలు కనకబండి సీతమ్మ మృతదేహంను ఆదివారం స్వగ్రామమైన భైరవునిపల్లికి తీసుకువచ్చారు. ఈ మృతి సమాచారం తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహమ్మద్ మోలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ మృతురాలు సీతమ్మ భౌతికకాయం పై ఎర్రజెండా కప్పి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అనంతరం, వారు మాట్లాడుతూ కనక బండి సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని అన్నారు. సీతమ్మ మృతి బాధాకరమని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు గుండపనేని హరినాథ్, గుండపనేని చలపతిరావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, బాగం నరసింహారావు, పాల్తియ శ్రీనివాసరావు, పాలపాటి అశోక్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఆలేటి ఉమామహేష్, సహాయ కార్యదర్శిలు పార్టీ శ్రేణులు ఉన్నారు. అలాగే కనక బండి సీతమ్మ మృతదేహాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులు అర్పించారు.

# ఉత్తమ కవి వీరబాబుకు ఘన సన్మానం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

అనాసాగారం గ్రామానికి చెందిన ప్రజా కవి, మాజీ సర్పంచ్ చిలకబత్తిని వీరబాబుకు ఆదివారం విజయవాడలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ప్రపంచ తెలుగు కవుల మహాసభల సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ మహాసభలో చిలకబత్తిన వీరబాబు తన ప్రతిభను కనపరిచారు. దీంతో ఉత్తమ కవిగా నిర్వహాకులు ఘనంగా సన్మానించి



అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఏపీ తెలుగు సాహిత్య అకాడమీ, సాంస్కృతిక చైర్మన్ ఆర్.డీ.విల్సన్, బాలా సాహిత్య వేత్త ఉమామహేశ్వరావుల సమక్షంలో వీరబాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత వీరబాబు మాట్లాడుతూ తనకు ఎన్నో అవార్డులు, సన్మానాలు జరిగినప్పటికీ, వెంకయ్య నాయుడు తన సాహిత్యంను మెచ్చుకుని భుజం తట్టి అభినందించటం చాలా సంతోషంగా ఉందన్నారు.

# 1987-1997 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం ప్రభాతవార్త:** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఖమ్మం పట్టణం నందు కేవీఎం పాఠశాల కత్తుల వీరమ్మ స్మారక బాలికోన్నత పాఠశాల నందు ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు (1987-1997) వరకు చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక గొల్లగూడెంలో గల చేరుకూరి మామిడి తోట యందు ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం యందు ఉపాధ్యాయులు జానకి టీచర్ సరళ టీచర్ చిట్టెమ్మ టీచర్ ఫ్లారెన్స్ టీచర్ శోభ టీచర్ పాల్గొని విద్యార్థులతో తమ అనుభవాలను తమ విలువైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది విద్యార్థులు ఈ స్థాయికి రావటానికి పడ్డ కష్టం గురించి మాట్లాడటం పూర్వ విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు ఎంతో సంతోషపడ్డారు అలాగే ఈ సమ్మేళనంలో విద్యార్థి విద్యార్థులు మాట్లాడి ఉపాధ్యాయులతో వారికున్న అనుబంధాన్ని నెరవేసుకున్నారు అలాగే



వాళ్ళు ఎంత కష్టపడి ఈ స్థితికి చేరుకున్నది వివరించారు. ముందు తరాలు వారు కూడా వీరిని అనుసరించాల్సిందిగా ఉపాధ్యాయులు కోరుకున్నారు....

# కదిలిన సర్కారు.. కార్యాచరణ వేగవంతం..

- వార్త దినపత్రిక కథనానికి స్పందన
- బిజీ కొత్తూరులో నవోదయకు అంకురార్పణ
- మొట్ట మొదటిగా నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన నిర్మాణ సంస్థ






**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీలోని భీముని గుండం కొత్తూరు గ్రామంలో నెలకొల్పనున్న నవోదయ విద్యాలయానికి అంకురార్పణ పడనుంది. గత నెల 23 వ తారీఖున వార్త దినపత్రికలో నవోదయం ఉదయించేనా అనే శీర్షిక ప్రచురితమైన కథనానికి స్పందించిన సర్కారు కార్యాచరణను వేగవంతం చేసింది. నవోదయ విద్యాలయ నిర్మాణానికి సంబంధించిన నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతినిధులు ఆదివారం నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించి వారి ఉన్నత అధికారులకు నివేదికలు అందజేశారు. ఇప్పటికే ఈ గ్రామంలో సేకరించిన 997 సర్వే నంబర్ లోని 33 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. ఇట్టి భూమిని అప్పజెప్పడమే తడువుగా నవోదయ విద్యాలయ నిర్మాణానికి సుమారు 80 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కేంద్రీయ విద్యాలయాల నిర్మాణంలో అగ్రగామి సంస్థ అయిన నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ బి సి సి)నిర్మాణ సంస్థకు ఈ విద్యాలయ నిర్మాణ బాధ్యతను అప్పజెప్పడం జరిగింది ఈ ఎన్ బి సి సి సంస్థ దేశంలో ప్రసిద్ధిగాంచిన ఒరిస్సాలోని చంబల్పూర్ ఐఐటి, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్, ఎన్నో ప్రసిద్ధిగాంచిన కేంద్రీయ విద్యాలయాలను నిర్మించిన సంస్థ.ఇప్పటికే ఈ స్థలం వరకు వెళ్లడానికి కొత్తగూడెం మణుగూరు రహదారి నుండి బీజీ కొత్తూరు మీదుగా 2.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయి విద్యుత్ సౌకర్యం కోసం నిరంతరాయంగా త్రీ పేజ్ విద్యుత్ ఉండేలాగా 11 కెవి విద్యుత్ లైన్ కు ప్రతిపాదనలు పంపడం జరిగింది. నిర్మాణ సంస్థ ప్రతినిధులు నవోదయ విద్యాలయ నికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి విద్యుత్,నీటి సదుపాయాలు ఏర్పాటు కాగానే నిర్మాణం ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణ జోక్యం చేసుకొని సంబంధిత రహదారి విద్యుత్తు నీటి సదుపాయం కల్పిస్తే మరొక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో మరొక నవోదయ విద్యాలయం రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమ కానుంది. ఈ దిశగా ప్రభుత్వం అధికారులు అడుగులు వేసి త్వరగా నిర్మించాలని, మరుగున పడిన ఈ నిర్మాణాన్ని వెలికి తీసిన వార్త దినపత్రికకు మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.


వార్త
నవోదయం ఉదయించేనా...

# భావి భారత పౌరులను తీర్చిదిద్దే స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం...

- సింగరేణిలో "వరల్డ్ థింకింగ్ డే"...
- జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ జి.వి.కిరణ్ కుమార్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బేడెన్ పవల్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ లో ఆదివారం నాడు "వరల్డ్ థింకింగ్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ అండ్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ జి.వి.కిరణ్ కుమార్ హాజరై భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం సర్వ సమ్మత ప్రార్ధన నిర్వహించి బేడెన్ పవల్ విగ్రహానికి అతిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బేడెన్ పవల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 22 వ తారీఖున "వరల్డ్ థింకింగ్ డే" కార్యక్రమాన్ని సింగరేణి సంస్థ వ్యాప్తముగా అన్ని ఏరియాలలో ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో స్కౌట్స్ విద్యార్థులకు దేశ భక్తి, నాయకత్వ లక్షణాలు, విపత్తుల సమయంలో ధైర్యముగా ముందుకు వెళ్ళి సేవ చేసే విధముగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహద పడుతుందని, అందుకే యువత ను



మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన "అడ్వెంచర్ యాక్టివిటీస్" (సాహసోపేత కృత్యాలు), మంకీ క్రోల్, ఫీడింగ్ బాల్స్, రోప్ క్లైమ్బింగ్స్, టైర్ జంపింగ్ లలో స్కౌట్స్, గైడ్స్, కబ్స్, బుల్ బుల్స్ , రోవర్స్ రేంజర్స్, ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, సీనియర్ పిఓ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, యూనిట్ లీడర్లు , సింగరేణి ఎయిడెడ్ పాఠశాల, శ్రీ శారదా విద్యాలయం,సెంట్ జేవియర్ పాఠశాల, సింగరేణి మహిళా జూనియర్ డిగ్రీ కళాశాలలకు చెందిన దాదాపు 145 మంది స్కౌట్స్ స్టూడెంట్స్ , వారి స్కౌట్ మాస్టర్స్, రోవర్ స్కౌట్ లీడర్స్ రోవర్సు విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు

- వెబ్ సైట్ సమస్యలు పరిష్కరిస్తాం
- రామ్ నారాయణకు హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి
- సమస్యలు పరిష్కరించాలని కోరిన టియుడబ్ల్యూజే ఐజేయు బృందం
- కేబుల్ చానల్స్, చిన్న పత్రికలకు కూడా అక్రిడేషన్లు కల్పించాలని విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం :**



జర్నలిస్టు యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల అక్రిడేషన్, వెబ్ సైట్, కేబుల్ చానల్స్, చిన్న పత్రికల సమస్యలపై మంత్రి పొంగులేటి కి టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ నాయకుల బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ సారధ్యంలో ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామ్ నారాయణ ఈ సందర్భంగా మంత్రికి అన్ని విభాగాల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో 44709 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పారని, తమరు ఇచ్చిన జీవో ప్రకారం చూస్తే 50 కార్డులు కూడా రావనే గందరగోళం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు పెట్టిన నిబంధనలు ఇబ్బందిగా ఉన్నాయని, వెబ్ సైట్ ఓపెన్ చేస్తే అందులో అడిగే ప్రశ్నలు కార్డులు ఇచ్చేలా లేవని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. వెబ్సైట్ ఫార్మేట్ సులభతరంగా లేదని ప్రస్తావించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీలలో గత సాంప్రదాయం ప్రకారం రిజిస్టర్డ్ యూనియన్ నుంచి లెటర్ పంపితే కమిషనర్ కార్యాలయం ఆమోదించి వారిని కమిటీ లో సభ్యులుగా తీసుకున్నారని, ప్రస్తుతం దానిని పక్కన పెట్టి కలెక్టర్లకు అధికారం కల్పించడానినీ తప్పు పట్టారు. ఇది అత్యంత విచారకరమన్నారు. పాత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జీవో ప్రకారం కలెక్టర్ అందరిని నామినేట్ చేస్తారనే ఉందని , ఇది సాధ్యం కాదని, కలెక్టర్కు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుందని పేర్కొన్నారు. మా విన్నపాన్ని పరిశీలించి గతంలో అక్రిడేషన్ కమిటీలు ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని రామ్ నారాయణ మంత్రిని కోరారు. జీవో ప్రకారం పెద్ద పత్రికలు, శాటిలైట్ చానల్స్, డెస్క్ జర్నలిస్టుల కార్డులు తగ్గించడం జరిగిందని, దీంతో ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో జర్నలిస్టులు ఉన్నారని పేర్కొన్నారు. చిన్న పత్రికల వారు కూడా తమకు గతంలో మాదిరిగా కార్డులు రావని ఆందోళనలో ఉన్నారని, కేబుల్ చానల్స్ జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని వివరించారు. గతంలో వారు కార్డులు పొందినప్పటికీ , ఈసారి కార్డులు రావని ఆందోళన చెందుతున్నారని 20 నిమిషాల పాటు అన్ని అంశాలపై మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అక్రిడేషన్ వెబ్ సైట్ ను సరళీకరణ చేస్తామన్నారు. అక్రిడేషన్ల గడువు మరో నెల పొడిగింపు జరుగుతుందని, జర్నలిస్టులు, సంఘాల నాయకులు ఆందోళన చెందరాదన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మోయినుద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేగినాటి మాధవరావు, జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాలరావు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.